# మహి న్యూస్

www.mahinewsindia.com

MAHI NEWS

Epaper: https://epaper.mahinewsindia.com

తెలుగు దినపత్రిక



విలేకరులు కావలెను

మహి న్యూస్

ఆంధ్రప్రదేశ్‌లో వెలువడుతున్న మహి న్యూస్ తెలుగు దినపత్రికకు ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ, మండలాల విలేకరులు కావలెను. తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలను రాయగలిగి ఉన్న వారికి, వార్తలను టైపు చేయగలిగి ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

-: సంప్రదించండి :-

9059585898



ఆంధ్రప్రదేశ్,తెలంగాణ. | సంపుటి : 02 | సంచిక : 168 | ఎడిటర్ : నీలి రాముసుబ్బయ్య, | పేజీలు : 8 | వెల రూ. 2 | శనివారం -19 - సెప్టెంబర్ - 2026

Published From :YSR Kadapa circulated by Kurnool I Anatapuram I Chittoor I East & West Godavari I Guntur I Krishna I Nellore I Srikakulam I Visakhapatnam I Vijayanagaram I Prakasham & Hyderabad & Telangana


## బెంగాల్ ఉపపోరు: మమత వర్గం పార్టీకి 'ఫుట్‌బాల్ ప్లేయర్'.. రెబల్ వర్గానికి 'ఎన్వలప్'



తృణమూల్ కాంగ్రెస్‌లోని రెండు వర్గాలకు కొత్త పేర్లు, గుర్తులు కేటాయింపు

మమత వర్గానికి 'మమత ఆల్ ఇండియా తృణమూల్ కాంగ్రెస్' పేరు ఖరారు

రెబల్ వర్గానికి 'డెమోక్రటిక్ తృణమూల్ కాంగ్రెస్'గా గుర్తింపు

మమత వర్గానికి 'ఫుట్‌బాల్ ప్లేయర్', ఆరుప్ వర్గానికి 'ఎన్వలప్' చిహ్నం

బెంగాల్ ఉపఎన్నికల కోసం ఈసీ తాత్కాలిక ఏర్పాటు

## పాకిస్థాన్‌లో మసీదుపై ఆత్మాహుతి దాడి.. 15 మంది మృతి



పాకిస్థాన్‌లోని కోహట్‌లో మసీదుపై ఉగ్ర దాడి

ఈ ఘటనలో ఐదుగురు పోలీసులతో సహా 15 మంది మృతి

50 మందికి పైగా తీవ్ర గాయాలు, పలువురి పరిస్థితి విషమం

పోలీసు కార్యాలయమే లక్ష్యంగా దాడి జరిగినట్టు అనుమానం

ఇప్పటివరకు ఏ ఉగ్రవాద సంస్థ బాధ్యత ప్రకటించలేదు



## దుగరాజపట్నంలో భారీ షిప్‌యార్డ్.. రూ.15 వేల కోట్ల పెట్టుబడి!

- దుగరాజపట్నంలో గ్రీన్‌ఫీల్డ్ షిప్‌యార్డ్
- ఎండీఎల్‌తో ఏపీ ప్రభుత్వ ఎంవోయూ
- ఐదేళ్లలో రూ.15 వేల కోట్ల పెట్టుబడి
- 45 వేల మందికి ఉపాధి అవకాశాలు
- ఏటా 12 లక్షల గ్రాస్ టన్నుల సామర్థ్యం

## రాయలసీమ పౌరుషం ఏమిటో చూపిస్తాం: విజయసాయిరెడ్డి



- సీమ ప్రాంత అభివృద్ధికి ప్రతిరూపంగా కొత్త పార్టీ రాబోతోందన్న విజయసాయిరెడ్డి
- టీడీపీ, వైసీపీ రెండూ కుటుంబ రాజకీయాలకే ప్రాధాన్యతనిచ్చాయని విమర్శ
- యువత భాగస్వామ్యంతో సీమను తిరిగి రతనాలసీమగా మారుస్తానని హామీ

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కొత్త శకం ప్రారంభం కాబోతోందని, రాయలసీమ ప్రాంత అభివృద్ధి,

# విశాఖకు ఐటీ కళ..
# అమరావతిలో క్వాంటం విప్లవం

### రూ.526 కోట్ల పెట్టుబడులతో 10 ఐటీ ప్రాజెక్టులకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం

- అమరావతి కేంద్రంగా క్వాంటం టెక్నాలజీ హబ్.. రూ.2,700 కోట్లతో సృష్టి క్వాంటం సంస్థ
- లోకేశ్ ప్రత్యేక చొరవ.. ఏపీకి ఐటీ, క్వాంటం కంపెనీల క్యూ.. వేల ఉద్యోగాలకు ఎస్ఐపీబీ గ్రీన్ సిగ్నల్
- ఐటీ మంత్రి నారా లోకేశ్ కృషితో ఏపీకి తరలివస్తున్న టెక్ కంపెనీలు
- విశాఖలో డెలాయిట్, ముత్తూట్ ఫిన్‌కార్ప్ భారీ ఆపరేషన్స్ సెంటర్ల ఏర్పాటు
- రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 9,000 కొత్త ఉద్యోగాల కల్పనకు మార్గం సుగమం





అమరావతి: ఆంధ్రప్రదేశ్‌ను టెక్నాలజీ రంగంలో అగ్రగామిగా నిలిపేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తున్నాయి. ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ ప్రత్యేక చొరవ, నిరంతర కృషితో రాష్ట్రానికి దిగ్గజ ఐటీ, మిగతా 2 లో



## 'మొదట శివసేన.. తర్వాత ఎన్సీపీ.. ఇప్పుడు టీఎంసీ'.. ఎన్నికల సంఘంపై రాహుల్ షాకింగ్ కామెంట్స్

టీఎంసీ పేరు, గుర్తును తాత్కాలికంగా ఫ్రీజ్ చేసిన ఎన్నికల సంఘం

మమతా వర్గానికి రాహుల్ గాంధీ మద్దతు

ఈసీ, బీజేపీపై రాహుల్ తీవ్ర ఆరోపణలు

రెండు టీఎంసీ వర్గాల మధ్య పేరు, గుర్తుపై వివాదం

కొత్త పేర్లు, గుర్తులు ఎంచుకోవాలని ఈసీ ఆదేశం

# విశాఖను గ్లోబల్ టెక్ హబ్‌గా మార్చడమే లక్ష్యంగా ప్రభుత్వ అడుగులు

### సీఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు భేటీ

- విశాఖకు ఐటీ కళ.. చంద్రబాబు అధ్యక్షతన ఎస్ఐపీబీ కీలక నిర్ణయాలు
- రూ.526.25 కోట్ల విలువైన 10 ఐటీ ప్రాజెక్టులకు ఆమోదముద్ర
- విశాఖలో భారీ కేంద్రాలు ఏర్పాటు చేయనున్న డెలాయిట్, ముత్తూట్ ఫిన్‌కార్ప్



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌ను ఐటీ, పారిశ్రామిక రంగాల్లో అగ్రగామిగా నిలిపే దిశగా ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన శుక్రవారం జరిగిన 21వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల మిగతా 2 లో

## బీఆర్ఎస్ నాయకులను టార్గెట్ చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### మా ఆస్తులు తీసుకుని రూ. 1,000 కోట్లు ఇవ్వండి: రేవంత్ కు కేటీఆర్ సవాల్

హైదరాబాద్ అభివృద్ధి కోసం రాత్రింబవళ్లు ప్రయత్నించామని వెల్లడి

కేసీఆర్‌కు వెయ్యి ఎకరాల భూమి ఉందని అసత్య ప్రచారం చేశారని మండిపాటు



నాంపల్లి ఏసీబీ ప్రత్యేక కోర్టు విచారణకు హాజరైన అనంతరం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ...

హైదరాబాద్: ఫార్ములా ఈ-రేస్ కేసులో కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో మిగతా 2 లో



## చెబితే నేనే భోజనం పెట్టి పొలం చూపించేవాడ్ని: హరీశ్ రావు

- సిద్దిపేటలో తన భూముల పరిశీలనపై హరీశ్ రావు స్పందన
- వస్తున్నారని చెబితే తానే ఏర్పాట్లు చేసేవాడినని వ్యాఖ్య
- 3,000 మంది పోలీసుల మోహరింపుపై ఆశ్చర్యం వ్యక్తం చేసిన హరీశ్
- తన ఆస్తులన్నీ అఫిడవిట్‌లో ప్రకటించానని స్పష్టీకరణ
- అబద్ధాలు ప్రచారం చేయొద్దని కాంగ్రెస్ నేతలకు హితవు

# 22ఏ భూములపై సర్కార్ కీలక నిర్ణయం..
# సమస్యలకు చెక్ పెట్టేలా హైలెవల్ కమిటీ!

### పరిష్కారానికి కార్యాచరణ రూపొందించనున్న కమిటీ

ఛైర్మన్‌గా సీసీఎల్ఏ కమిషనర్ లోకేశ్ కుమార్

ఇద్దరు ఉన్నతాధికారులు సభ్యులుగా నియామకం

భూ యజమానుల విజ్ఞప్తుల పరిశీలన

క్షేత్రస్థాయి సమస్యలపై కమిటీ దృష్టి



హైదరాబాద్: తెలంగాణలో సెక్షన్ 22-ఏ కింద నిషేధిత జాబితాలో ఉన్న భూముల సమస్యలకు చెక్ పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ జాబితాకు సంబంధించి భూ యజమానులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, పెండింగ్ విజ్ఞప్తులను పరిశీలించి పరిష్కరించేందుకు హైలెవల్ కమిటీని ఏర్పాటు చేసింది. దీనిపై ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ముగ్గురు ఉన్నతాధికారులతో ఈ కమిటీని ఏర్పాటు చేశారు. సీసీఎల్ఏ కమిషనర్ లోకేశ్ కుమార్‌ను కమిటీ ఛైర్మన్‌గా నియమించారు. లా సెక్రటరీ పాపిరెడ్డి, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు సభ్యులుగా ఉంటారు. 22-ఏ నిషేధిత భూముల జాబితాలో ఉన్న అంశాలను కమిటీ సమగ్రంగా పరిశీలించనుంది. భూ యజమానులు ఎదుర్కొంటున్న క్షేత్రస్థాయి సమస్యలు, వారి విజ్ఞప్తులను పరిశీలించి పరిష్కారానికి అవసరమైన కార్యాచరణను రూపొందించనుంది. ఏళ్లుగా నిషేధిత జాబితాలో భూములు ఉండటంతో వాటి క్రయవిక్రయాలు, రిజిస్ట్రేషన్ల విషయంలో పలువురు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీపై భూ యజమానుల్లో ఆశలు నెలకొన్నాయి. సమస్యలను వేగంగా పరిశీలించి పరిష్కారం చూపే దిశగా కమిటీ పనిచేయనుంది. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఈ నిర్ణయాన్ని ప్రకటించగా, తాజాగా ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.

## సిద్దిపేట భూముల్లో కాషాయ జెండాలు పాతుతాం: కాంగ్రెస్, బీఆర్ఎస్‌లపై బండి సంజయ్ తీవ్ర ధ్వజం



- భూకబ్జా ఆరోపణలకు ఆధారాలు ఉంటే భూములు స్వాధీనం చేసుకోవాలన్న బండి సంజయ్
- కేసీఆర్ కు పుట్టుకతోనే వందల ఎకరాలు లేవనే విషయం అర్థమవుతోందని వ్యాఖ్య
- కేసీఆర్ గతమంతా అవినీతి, భూదందాలతో నిండిపోయిందని ఆరోపణ

# చత్రాజీ ఆసుపత్రిలో గణేష్ వేడుకలు... నిమజ్జనానికి తగిలిన గణనాథుడు!

చిత్రాజి ఆసుపత్రిలో ఐదు రోజులపాటు

నిత్యం పూజలు అందుకున్న గణనాథుడికి ఘనంగా నిమజ్జనం

నిమజ్జనంలో పాల్గొన్న ఆసుపత్రి ఎండి డాక్టర్ రాజేందర్ కుటుంబ సభ్యులు







వికారాబాద్ జిల్లా పరిగి (మహి న్యూస్): వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఐదు రోజులపాటు చిత్రాజీ ఆసుపత్రిలో నిత్యం పూజలు అందుకున్న గణనాథుని శుక్రవారం సాయంత్రం లక్నాపురం ప్రాజెక్టుల్లో నిమజ్జనం చేయుటకు తరలించారు. నిమజ్జనం కార్యక్రమంలో చత్రాజి హాస్పటల్ సిబ్బంది ఆస్పత్రి ఎండి డాక్టర్ రాజేందర్ కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని గణనాథుని ఘనంగా నిమజ్జనం కు తరలించారు. నిమజ్జనం సమయంలో ఆస్పత్రి ఎండి సిబ్బందితో కలిసి ఆటపాటల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆస్పత్రి యాజమాన్యం సిబ్బంది కాకుండా చుట్టుపక్కల ఉన్న భక్తులు సైతం భారీ సంఖ్యలో నిమజ్జన కార్యక్రమంలో పాల్గొని నిమజ్జనాన్ని విజయవంతం చేశారు

# వినాయక మండపం వద్ద ఆర్థిక సహాయ అందించిన వార్డు కౌన్సిలర్

- అభిబ్ ఉన్నిసా ఆయు బ్



వికారాబాద్ జిల్లా పరిగి (మహి న్యూస్): గౌరవ ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి గారి ఆదేశాలతో 8వ వార్డు కౌన్సిలర్ హబీబున్నిసా అయ్యూబ్ ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద వృత్తి నిర్వహిస్తున్న వారికి సహాయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వృత్తి నిర్వహిస్తున్న వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించారు. ప్రజల అవసరాలను గుర్తించి, మత సామరస్యం , సోదరభావాన్ని కాపాడుతూ అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటామని కౌన్సిలర్ హబీబున్నిసా అయ్యూబ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, వడ్డె అంజి శివాజీ సైదుల్ జె శివాజీ కార్తీక్ నయ్యుమ్ అఫ్రోజ్ కె శ్రీను దాసరి రాజు రఫీ రామ తులసి బుజ్జి యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పోల్కంపల్లి లో ఎస్ ఐ ఆర్ ప్రక్రియ పూర్తి:-తాసిల్దార్ వెంకటేశ్వరి

పోల్కంపల్లి లో ఎస్ ఐ ఆర్ ప్రక్రియను పరిశీలించిన పరిగి మండల పార్టీ అధ్యక్షుడు

జి వెంకట్ రాములు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి




వికారాబాద్ జిల్లా పరిగి (మహి న్యూస్): పరిగి మండలం పోల్కంపల్లి గ్రామం లో పరిగి మండలం తహసీల్దార్ తో కలిసి ఎస్ ఐ ఆర్ కింద వచ్చిన నోటీసులకు ఆధారరాలు తీసుకొని ఓటరు నమోదు ప్రక్రియను పూర్తి చేయడము జరిగింది, ఈ కార్యక్రమంలో పరిగి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జి. వెంకట్ రాములు, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, నర్సయ్యగూడ సర్పంచ్ బాలరాజ్ రాంచంద్ర రెడ్డి, గ్రామకార్యదర్శి బి ఎల్ వో శివరామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## కొప్పుల హరీశ్వర్ రెడ్డి సేవలు చిరస్మరణీయం

మూడో వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన కౌన్సిలర్ మీర్ తాహేర్ అలీ




వికారాబాద్ జిల్లా పరిగి (మహి న్యూస్): మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్, పరిగి నియోజకవర్గానికి ఐదుసార్లు ఎమ్మెల్యేగా సేవలందించిన స్వర్గీయ కొప్పుల హరీశ్వర్ రెడ్డి మూడో వర్ధంతి సందర్భంగా పరిగి మున్సిపల్ కౌన్సిలర్ మీర్ తాహేర్ అలీ ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించిన అనంతరం మాట్లాడారు. క్షేత్రస్థాయి నాయకుడిగా ప్రజా సేవను ప్రారంభించి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్ స్థాయికి ఎదిగిన కొప్పుల హరీశ్వర్ రెడ్డి పరిగి ప్రాంత అభివృద్ధికి విశేష కృషి చేశారని అన్నారు. పరిగి గడ్డపై చెరగని ముద్ర వేసిన ప్రజా నాయకుడిగా ఆయన ఎప్పటికీ గుర్తుండిపోతారని అన్నారు. ఆయన చూపిన అభివృద్ధి బాట, రాజకీయ విలువలు, ప్రజాసేవ పట్ల అంకితభావం నేటి తరానికి ఆదర్శమని అన్నారు. ప్రజల కోసం ఆయన చేసిన సేవలు, అభివృద్ధి కార్యక్రమాలు చిరస్మరణీయమని, నాయకులు మరణించినా వారి ఆశయాలు, సేవలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని మీర్ తాహేర్ అలీ అన్నారు.

## నిమజ్జనం కు తరలిన సుల్తాన్పూర్ గణనాథుడు.....



వికారాబాద్ జిల్లా పరిగి (మహి న్యూస్): మండల పరిధిలోని సుల్తాన్పూర్ గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో ప్రతిష్టిప్రతిష్టించిన గణనాథుడు ఐదు రోజులు పూజలు అందుకోవడం జరిగింది. కమిటీ సభ్యులు లడ్డు వేలంపాట నిర్వహించగా ఒక్క లక్ష యాభై వేల రూపాయలకు భక్తులు తీసుకున్నారు. ఆలయ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులు సురేందర్ రెడ్డి, అధ్యక్షులుగా శ్రీధర్ రెడ్డి, ఉప అధ్యక్షులుగా చంద్రశేఖర్ రెడ్డి, జనరల్ కార్యదర్శిగా వెంకటేశ్వర్ రెడ్డి, ఆర్థిక కార్యదర్శిగా వీరంగి రామ్ రెడ్డిని ఎన్నుకున్నారు. అనంతరం గణనాథుని శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. గణనాథుని ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## పోల్కంపల్లి గ్రామంలో స్మార్ట్ కార్డులను పంపిణీ

-మండల కాంగ్రెస్ అధ్యక్షులు వెంకట్ రాములు.



వికారాబాద్ జిల్లా పరిగి (మహి న్యూస్): మండల పరిధిలో పోల్కంపల్లి గ్రామంలో ఎమ్మార్వో వెంకటేశ్వరి తో కలిసి మండల కాంగ్రెస్ అధ్యక్షులు వెంకట్ రాములు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకట్ రాములు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరంగా కృషి చేస్తుందని పేర్కొన్నారు. పేద ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాలరాజు, మండల ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, రామచంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ్ గ్రామ యోజన నిధులను సకాలంలో వినియోగించాలి

ఎస్సీ, ఎస్టీ, బీసీ యువతకు అమర్ రాజా బ్యాటరీస్‌లో శిక్షణతో పాటు ఉద్యోగావకాశాలు

ఎస్సీలకు చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటుపై విస్తృత అవగాహన కల్పించాలి

జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి

కర్నూలు, సెప్టెంబర్ 18: (మహి న్యూస్): ఆదర్శ్ గ్రామ యోజన కింద జిల్లాలో అందుబాటులో ఉన్న నిధులను సకాలంలో వినియోగించి, ఎస్సీ జనాభా అధికంగా ఉన్న గ్రామాల్లో అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో శుక్రవారం ఎస్సీ, ఎస్టీ సంక్షేమ కార్యక్రమాల అమలు, నెట్ జీరో క్యాంపస్‌ల పురోగతిపై వివిధ సంక్షేమ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ జనాభా 50 శాతానికి పైగా ఉన్న గ్రామాల్లో తాగునీరు, ఇతర మౌలిక వసతుల కోసం గ్రామ అభివృద్ధి ప్రణాళికలను సేకరించి పనులకు అనుమతులు మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం వివిధ దశల్లో ఉన్న పనులను వేగవంతం చేసి నవంబర్ నెలాఖరులోగా ఆదర్శ్ గ్రామ యోజన నిధులను పూర్తిస్థాయిలో వినియోగించాలని ఆదేశించారు. డీవీఎంసీ సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని, ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళికకు సంబంధించి మంజూరైన నిధులు, ఖర్చు చేసిన మొత్తం, లబ్ధి పొందిన వారి వివరాలతో సమగ్ర నివేదికను సమర్పించాలని అధికారులను ఆదేశించారు.

### ఎస్సీ యువతకు స్వయం ఉపాధిపై అవగాహన

ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలోని apsccorporation.ap.gov.in పోర్టల్‌పై విస్తృత ప్రచారం నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఎస్సీ లబ్ధిదారులు సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల రంగంలో ఉపాధి అవకాశాలను వినియోగించుకునేలా ప్రోత్సహించాలని తెలిపారు. తయారీ, సేవలు, వ్యాపారం, వర్క్‌షాప్‌లు తదితర రంగాల్లో ఉన్న అవకాశాలపై అవగాహన కల్పించాలన్నారు. కొత్త మార్గదర్శకాలు అందుబాటులోకి వచ్చిన వెంటనే ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం పై ప్రచారం చేపట్టాలని సూచించారు. ఆన్‌లైన్ దరఖాస్తుల్లో లబ్ధిదారులకు ఇబ్బందులు ఎదురైతే సంబంధిత కార్యాలయాల్లో ప్రత్యేక సహాయం అందించి దరఖాస్తులు నమోదు చేయాలని ఆదేశించారు.




### జీసీసీ ఉత్పత్తులకు ప్రత్యేక విక్రయ కేంద్రం



కలెక్టరేట్‌లో గిరిజన సహకార సంస్థ ఉత్పత్తుల విక్రయానికి ప్రత్యేక అవుట్‌లెట్ ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని ట్రైబల్ వెల్ఫేర్ అధికారులను ఆదేశించారు. అరకు కాఫీ విక్రయానికి కూడా ప్రత్యేక అవుట్‌లెట్ ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని సూచించారు. అనంత అరణ్య ప్లాంటేషన్ కార్యక్రమం కింద సంక్షేమ హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో నిర్దేశించిన లక్ష్యాలను సాధించేలా పనులను వేగవంతం చేయాలని డ్వామా పీడీని ఆదేశించారు. అవసరమైన ప్రాంతాల్లో నీటి సౌకర్యం కోసం బోర్‌వెల్‌ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి, ప్లాంటేషన్ విస్తీర్ణాన్ని పెంచాలని సూచించారు.

### 171 సంస్థల్లో సౌర విద్యుత్ ఏర్పాటుకు చర్యలు

జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, ఆశ్రమ పాఠశాలలు తదితర 171 సంస్థల్లో సౌర విద్యుత్ వ్యవస్థల ఏర్పాటుకు చర్యలు చేపట్టినట్లు నెడ్‌క్యాప్ అధికారులు కలెక్టర్‌కు వివరించారు. టెండర్ ప్రక్రియ పూర్తయి పనులు అప్పగించిన నేపథ్యంలో సంబంధిత సంస్థలతో సమన్వయం చేసుకుని కర్నూలు జిల్లాలో పనులను ముందుగా ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. కాపు భవన్, బీసీ భవన్ తదితర నిర్మాణ పనులకు సంబంధించిన నిధులను సకాలంలో వినియోగించి పెండింగ్ పనులను పూర్తి చేయాలని సూచించారు.

### హాస్టళ్లలో మౌలిక వసతులకు ప్రాధాన్యం

బీసీ బాలుర, బాలికల హాస్టళ్లు, సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో అవసరమైన మౌలిక వసతులను గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో పనులు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ట్యూబ్‌లైట్లు, ఫ్యాన్లు, ప్రహరీ గోడలు, పారిశుధ్యం తదితర అవసరాలను పరిశీలించి అందుబాటులో ఉన్న నిధులను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. జిల్లాలోని అనుసంధానం లేని ఆవాసాలను గుర్తించి పూర్తి జాబితాను సిద్ధం చేయాలని, అవసరమైన చోట కల్వర్టులు, చిన్న వంతెనలు, బ్రిడ్జిల నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రధానమంత్రి జన వికాస్ కార్యక్రమం కింద 500 పడకల మైనారిటీ బాలుర హాస్టల్ నిర్మాణానికి ఎస్సీ, బీసీ సంక్షేమ శాఖల పరిధిలో అందుబాటులో ఉన్న స్థలాలను గుర్తించి వినియోగించే అవకాశాలను పరిశీలించాలని సూచించారు.

### అమర్ రాజా బ్యాటరీస్‌లో శిక్షణ.. ఉద్యోగం

ఎస్సీ, ఎస్టీ, బీసీ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా తిరుపతికి చెందిన అమర్ రాజా బ్యాటరీస్ సంస్థలో ఏడాది పాటు శిక్షణ అందించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. శిక్షణ కాలంలో నెలకు రూ.13 వేల స్టైపెండ్, శిక్షణ అనంతరం ఉద్యోగం కల్పించి నెలకు రూ.25 వేల వేతనం అందించే అవకాశం ఉందన్నారు. 10వ తరగతి ఉత్తీర్ణులైన 19 నుంచి 35 సంవత్సరాల వయస్సు గల ఎస్సీ, బీసీ యువత ఈ అవకాశాన్ని వినియోగించుకునేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశంలో సీపీఓ భారతి, డ్వామా పీడీ నరసింహారెడ్డి, సాంఘిక సంక్షేమ అధికారి రాధిక, బీసీ సంక్షేమ అధికారి ప్రసూన, గిరిజన సంక్షేమ అధికారి సురేష్, నెడ్‌క్యాప్ అధికారి వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపాల్లో ఎమ్మెల్యే గౌరు చరిత పూజలు

అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు అన్నప్రసాదం వడ్డింపు




కర్నూలు, సెప్టెంబర్ 18: (మహి న్యూస్): కల్లూరు అర్బన్‌లోని శరిన్‌నగర్‌తో పాటు కల్లూరు ప్రాంతంలో ఏర్పాటు చేసిన వివిధ వినాయక మండపాలను పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరిత రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా మండపాల్లో వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్న గౌరు చరిత రెడ్డి భక్తులకు స్వయంగా అన్నప్రసాదం వడ్డించారు. వినాయక ఉత్సవాల సందర్భంగా భక్తులతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొని, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికలపై టీడీపీ నాయకుల సమావేశం



కర్నూలు, సెప్టెంబర్ 18: (మహి న్యూస్): మాధవి నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరిత రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు, నందికొట్కూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గౌరు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో కల్లూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో గ్రామాల వారీగా పార్టీ పరిస్థితి, నాయకుల సమన్వయం, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అంశాలపై సమావేశంలో చర్చించినట్లు తెలిపారు. గ్రామస్థాయిలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాల్సిన అంశాలపై చర్చ జరిగింది. ఈ సమావేశంలో ఏపీ కార్పొరేషన్ డైరెక్టర్లు డి. రామాంజనేయులు, రామ గిడ్డయ్య, ఉలిందకొండ సొసైటీ చైర్మన్ ఈవీ రమణ, పునలూరు ప్రభాకర్‌రెడ్డి, తడకనపల్లి మాజీ సర్పంచ్ సహారా బి.తో పాటు కల్లూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.



## బనగానపల్లెలో సర్వాంగ సుందరంగా ముస్తాబైన నూతన షాదీఖానా




బనగానపల్లె, మహి న్యూస్, సెప్టెంబర్ 18: ముస్లిం సోదరుల చిరకాల స్వప్నం మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి కృషితో సాకారమైంది. బనగానపల్లె పట్టణంలో అత్యాధునిక వసతులతో నిర్మించిన నూతన షాదీఖానా ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. ఈ నెల 20న భవనాన్ని ప్రారంభించి అందుబాటులోకి తీసుకురానున్నారు. ముస్లింలు తమ కుటుంబాల్లో జరిగే వివాహాలు, నిశ్చితార్థాలు, ఇతర శుభకార్యాలను గౌరవప్రదంగా, సౌకర్యవంతంగా నిర్వహించుకునేలా షాదీఖానాను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. బనగానపల్లె నియోజకవర్గంలోని ముస్లిం సోదరుల విజ్ఞప్తి మేరకు 2018లో బీసీ జనార్దన్ రెడ్డి అప్పటి టీడీపీ ప్రభుత్వ పెద్దలను ఒప్పించి షాదీఖానా నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారు. నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టారు. అయితే 2019లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో నిర్మాణ పనులు నిలిచిపోయాయి. బీసీ జనార్దన్ రెడ్డికి మంచి పేరు వస్తుందనే ఉద్దేశంతోనే రాజకీయ కక్షతో పనులు నిలిపివేశారు. 2024 ఎన్నికల్లో ప్రజల ఆశీస్సులతో ఘన విజయం సాధించిన బీసీ జనార్దన్ రెడ్డి, ముస్లిం సోదరులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకునే దిశగా షాదీఖానా నిర్మాణ పనులను తిరిగి పునః ప్రారంభించారు. ప్రభుత్వం మంజూరు చేసిన రూ.కోటికి అదనంగా తన సొంత నిధులు రూ.1.60 కోట్లు వెచ్చించి నిర్మాణ పనులను పూర్తి చేయించారు. మొత్తం రూ.2.60 కోట్లతో షాదీఖానాను ఆధునిక హంగులతో సుందరంగా తీర్చిదిద్దారు. షాదీఖానాలో విశాలమైన ప్రధాన హాల్, డైనింగ్ ఏరియా, వధూవరుల కోసం ప్రత్యేక గదులు, సువిశాలమైన పార్కింగ్ తదితర సౌకర్యాలను ఏర్పాటు చేశారు. ముస్లిం కుటుంబాలు తమ వివాహాలు, ఇతర శుభకార్యాలను సౌకర్యవంతంగా నిర్వహించుకునేలా అవసరమైన ఆధునిక మౌలిక వసతులను కల్పించారు. ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ.. ముస్లిం సోదరులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న బీసీ జనార్దన్ రెడ్డి నూతన షాదీఖానాను ఈ నెల 20న ప్రారంభించి బనగానపల్లె నియోజకవర్గ ముస్లింలకు అంకితం చేయనున్నారు. దీంతో ముస్లిం సోదరుల చిరకాల ఆకాంక్ష నెరవేరడంతో పాటు, వారి సామాజిక అవసరాలకు ఉపయోగపడే మరో కీలక వసతి అందుబాటులోకి రానుంది.

# 22ఏ దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం వద్దు

పింఛను దరఖాస్తుల పరిశీలన సెప్టెంబర్ 20లోగా పూర్తి చేయాలి

అక్షరాంధ్ర కార్యక్రమంలో నిర్లక్ష్యం వద్దు

స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలను ముమ్మరం చేయాలి

జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి

కర్నూలు, సెప్టెంబర్ 18: (మహి న్యూస్): 22ఏకు సంబంధించిన ఒక్క దరఖాస్తు కూడా పెండింగ్‌లో ఉండకూడదని, గడువులోగా అన్ని దరఖాస్తులను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి ఆర్డీవోలు, తహసీల్దార్లను ఆదేశించారు. శుక్రవారం 22ఏ, ఓటర్ల జాబితా ప్రక్రియ, పింఛను దరఖాస్తుల పరిశీలన, అక్షరాంధ్ర, స్వచ్ఛతా హీ సేవా తదితర అంశాలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 22ఏకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న అన్ని దరఖాస్తులను సోమవారం లోగా పరిష్కరించాలని ఆదేశించారు. రెవెన్యూ శాఖకు సంబంధించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) దరఖాస్తులను ప్రతిరోజూ పరిశీలించి ఎప్పటికప్పుడు





పరిష్కరించాలని సూచించారు. రెవెన్యూ శాఖలో పునఃప్రారంభమవుతున్న ఫిర్యాదుల శాతం ఎక్కువగా ఉందని, దీనిని తీవ్రంగా పరిగణించి నాణ్యమైన పరిష్కారాలు అందించడం ద్వారా రీఓపెన్ శాతాన్ని తగ్గించాలని ఆదేశించారు.

### ఓటర్ల జాబితా ప్రక్రియ వేగవంతం

ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో పెండింగ్‌లో ఉన్న ఫారం-6, ఫారం-7, ఫారం-8 దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎన్నికల నమోదు అధికారులను ఆదేశించారు. ఫొటో అప్‌డేషన్ తదితర ప్రక్రియలను కూడా పూర్తి చేయాలని సూచించారు. ఎమ్మిగనూరు, పాణ్యం, మంత్రాలయం నియోజకవర్గాల్లో పెండెన్సీ ఎక్కువగా ఉన్నందున ప్రత్యేక దృష్టి సారించి పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు.

### పింఛను దరఖాస్తుల పరిశీలనకు గడువు

జిల్లాలో ఇప్పటివరకు సుమారు 50 వేల కొత్త పింఛను దరఖాస్తులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. ఇందులో సుమారు 26 వేల వృద్ధాప్య పింఛన్లు, 14 వేల వితంతు పింఛన్లు, 5 వేల దివ్యాంగ పింఛన్లకు సంబంధించిన దరఖాస్తులు ఉన్నాయని పేర్కొన్నారు. కొత్త పింఛను దరఖాస్తుల భౌతిక పరిశీలన, ఆమోద ప్రక్రియను వేగవంతం చేసి సెప్టెంబర్ 20లోగా పరిశీలన పూర్తి చేయాలని ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు.

### అక్షరాంధ్రపై ప్రత్యేక పర్యవేక్షణ

అక్షరాంధ్ర కార్యక్రమం నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. కొన్ని మండలాల్లో వాలంటీర్లు, అభ్యసకుల హాజరు శాతం తక్కువగా ఉందని, వెంటనే హాజరు పెరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కర్నూలు రూరల్, కర్నూలు అర్బన్, కోసిగి, కౌతాళం, ఎమ్మిగనూరు తదితర ప్రాంతాల్లో హాజరు శాతం తక్కువగా ఉన్నందున ప్రతిరోజూ పర్యవేక్షించాలని సూచించారు. ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, డీఆర్‌డీఏ, మెప్మా, డ్వామా అధికారులు సమన్వయంతో అక్షరాంధ్ర కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు.

### స్వచ్ఛతా కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం

స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు గ్రామాలు, పట్టణాల్లో పారిశుధ్య, అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. స్వచ్ఛ పాఠశాల కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పారిశుధ్యం, పునర్వినియోగం, రీసైక్లింగ్ అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజలను కూడా భాగస్వాములను చేసి స్వచ్ఛతా కార్యక్రమాల్లో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని డీపీవో, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. చెత్త పేరుకుపోయిన ప్రాంతాలు, బహిరంగ ప్రదేశాలు, ప్రజా మరుగుదొడ్లు, జలవనరులు, రైల్వే స్టేషన్లు, బస్‌స్టాండ్లు తదితర ప్రాంతాల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. మూడో శనివారం సందర్భంగా స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్ర కార్యక్రమం కింద పారిశుధ్య అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. టెలీకాన్ఫరెన్స్‌లో కర్నూలు మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేసు, డీపీవో భాస్కర్, డీఆర్‌డీఏ పీడీ శ్రీధర్‌రావు, జిల్లా స్వర్ణ గ్రామ--స్వర్ణ వార్డు అధికారి భాస్కర్ నాయుడు, అడల్ట్ ఎడ్యుకేషన్ డీడీ చంద్రశేఖర్‌రెడ్డి, ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, ఎంపీడీవోలు, ఈవోఆర్డీలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ఆర్థిక మంత్రితో పయ్యావుల కేశవ్ భేటీ



అనంతపురం, మహి న్యూస్, సెప్టెంబర్ 18: ఢిల్లీ పర్యటనలో ఉన్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ నందర్భంగా ఆంధ్రప్రదేశ్‌కు నంబంధించిన పలు ఆర్థిక అంశాలు, రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం అందిస్తున్న నహకారం, రాష్ట్ర ఆర్థిక పురోగతి తదితర అంశాలపై చర్చించారు. రాష్ట్రానికి కేంద్రం నుంచి మరింత నహకారం అవసరమైన అంశాలను పయ్యావుల కేశవ్ కేంద్ర ఆర్థిక మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

# వివిధ శాఖలలో జరుగుతున్న అభివృద్ధి పనులు పెండింగ్ లేకుండా పూర్తి చేయాలి

### రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు

### 2024 నుంచి జిల్లాకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి



### జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

అనంతపురం, మహి న్యూస్ సెప్టెంబర్ 18:- జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులన్నీ పెండింగ్ లేకుండా త్వరితగతిని పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ వివిధ శాఖల అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్లోని రెవెన్యూ భవన్ నందు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై నంబంధిత శాఖల అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నవంబర్- 2024, నంవత్సరం నుంచి ఇప్పటివరకు జిల్లాలోని వివిధ శాఖలకు మంజూరు చేసిన అభివృద్ధి పనులను పెండింగ్ లేకుండా పూర్తి చేయాలన్నారు. సీఎం ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే నిధులు వెనక్కి వెళ్లే అవకాశం ఉందన్నారు. జిల్లాలో దాదాపు 24 శాఖలకు నంబంధించి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు అభివృద్ధి పనులు మంజూరు చేయడం జరిగిందన్నారు. సీఎం ఇచ్చిన అస్యూరెన్స్ పనులన్నీ పూర్తి చేయకపోతే మన జిల్లా అభివృద్ధిలో వెనుకబడే అవకాశం ఉందన్నారు. 24 శాఖల హెచ్ ఓ డి లు అభివృద్ధి పనుల నిర్వహణలో ఎటువంటి సమస్యలున్నా తమ దృష్టికి తెచ్చి వెంటనే పరిష్కరించుకోవాలన్నారు.



వైద్య ఆరోగ్య శాఖకు నంబంధించి రాయదుర్గం నియోజకవర్గం బొమ్మనహాలులో 30 లక్షలతో మంజూరు చేసిన హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ భవనం వెంటనే పూర్తి చేయడం జరిగిందని ఇలా ప్రతి శాఖ తమకు కేటాయించిన అభివృద్ధి పనులను నిర్లక్ష్యం చేయకుండా పూర్తి చేయాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వివిధ అంశాలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఓ గిరిధర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటేశ్వర్లు, డిఆర్ డి ఎ పిడి శైలజ, స్త్రీ శిశు నంక్షేమ శాఖ పిడి సాజిదా బేగం, జిల్లా విద్యాశాఖ అధికారి ఆయుబ్ హుస్సేన్, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ శ్రీనివాసులు, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మైనారిటీల సంక్షేమం, అభివృద్ధికి ప్రత్యేక చర్యలు





అనంతపురం, మహి న్యూస్, సెప్టెంబర్ 18: మైనారిటీలకు ప్రభుత్వం అందిస్తున్న నంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు నమర్థవంతంగా పనిచేయాలని ఏపీ శాసనసభ మైనారిటీల నంక్షేమ కమిటీ చైర్మన్ మహమ్మద్ నసీర్ అహ్మద్ సూచించారు. అనంతపురం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, ఎస్పీ పి.జగదీష్‌తో కలిసి మైనారిటీల నంక్షేమం, రిజర్వేషన్ల అమలు, అభివృద్ధి కార్యక్రమాలు, నంక్షేమ పథకాలపై కమిటీ నమీక్ష నిర్వహించింది. మైనారిటీల విద్య నైపుణ్యాభివృద్ధి, మహిళా సాధికారతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని చైర్మన్ సూచించారు. మహిళలకు వివిధ వృత్తి నైపుణ్యాల్లో శిక్షణ ఇచ్చి, బ్యాంకు రుణాల ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలని తెలిపారు. జిల్లాలోని వక్ఫ్ భూముల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని, ఆక్రమణలను తొలగించి ఆదాయ వనరులను పెంచేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మైనారిటీలు అధికంగా ఉన్న ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలని సూచించారు.





అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో మైనారిటీల కోసం ప్రత్యేకంగా డిగ్రీ కళాశాల, ఇంటర్మీడియట్ కళాశాల ఏర్పాటు చేయాలని కమిటీ నభ్యుడు, ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ కోరారు. మైనారిటీలకు రుణాలు, చర్చిలు, మసీదులకు స్వాధీన ధ్రువపత్రాల నమస్యలను పరిష్కరించాలని కోరారు. మైనారిటీలలో పేదరికం, నిరక్షరాస్యతను అధిగమించేందుకు అధికారులు బాధ్యతగా పనిచేయాలని కమిటీ నభ్యుడు ఇసాక్ బాషా అన్నారు. విద్యాసంస్థల్లో రిజర్వేషన్లు, నియామకాల్లో రోస్టర్ విధానం నక్రమంగా అమలవుతున్నదీ లేదో పరిశీలిస్తున్నట్లు తెలిపారు. మైనారిటీల నంక్షేమ పథకాలు అర్హులైన తుది లబ్ధిదారులకు చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కమిటీ నభ్యుడు సుందరపు విజయ్ కుమార్ సూచించారు. జిల్లాలో మైనారిటీల నంక్షేమం, విద్యాభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ ఓ.ఆనంద్ తెలిపారు. మైనారిటీ విద్యార్థుల కోసం వసతి గృహాలు, తరగతి గదులు, మరుగుదొడ్లు, ప్రహరీ గోడలు తదితర మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. విద్యాసంస్థల్లో మౌలిక వసతుల పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేస్తామని తెలిపారు.

# వికసిత్ భారత్ లక్ష్య సాధనపై కీలక చర్చలు

## ఢిల్లీ సదస్సులో పాల్గొన్న మంత్రి పయ్యావుల కేశవ్





న్యూఢిల్లీ/ అనంతపురం మహి న్యూస్ సెప్టెంబర్ 18: దేశాన్ని వికసిత్ భారత్‌గా తీర్చిదిద్దే లక్ష్యానికి అవసరమైన ఆర్థిక వనరులు, పెట్టుబడుల నమీకరణ, ఆర్థికాభివృద్ధి తదితర అంశాలపై ఢిల్లీలో జరుగుతున్న రెండు రోజుల నదస్సులో ఆంధ్రప్రదేశ్ ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు. కేంద్ర ఆర్థికశాఖ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 18, 19 తేదీల్లో నిర్వహిస్తున్న 'వికసిత్ భారత్ కోసం భారత ప్రయాణానికి ఆర్థిక వనరుల నమీకరణ' నదస్సులో రాష్ట్రాల ఆర్థిక మంత్రులు, ఆర్థికశాఖ ఉన్నతాధికారులు పాల్గొంటున్నారు. నదస్సులో దేశ ఆర్థికాభివృద్ధి, పెట్టుబడులకు అనుకూల వాతావరణం, రాష్ట్రాల ఆర్థిక పురోగతి, వ్యవసాయ రంగానికి ఆర్థిక నహకారం, ఇంధన మార్పిడి, కేంద్ర--రాష్ట్రాల నమన్వయం వంటి అంశాలపై చర్చలు జరుగుతున్నాయి.

# ఉద్యోగుల పీజీఆర్ఎస్ కు 09 అర్జీలు..



కాకినాడ, మహి న్యూస్, సెప్టెంబర్ 18: ప్రభుత్వ ఉద్యోగుల నమస్యల పరిష్కారం నిమిత్తం శుక్రవారం సాయంత్రం కాకినాడ కలెక్టరేట్ ప్రజావాణి హాలులో ఉద్యోగుల ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ ఈడి ఏ.శ్రీనివాసరావు, కలెక్టరేట్ పరిపాలన అధికారి సీహెచ్ వెంకట లక్ష్మి తదితరులు ఉద్యోగుల నుంచి అర్జీలు, వినతులు స్వీకరించారు. కార్యక్రమంలో ఉద్యోగులకు నంబంధించిన వివిధ నమస్యలపై 09 అర్జీలు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ వివిధ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

# నరేగా పనుల్లో జాప్యం సహించేది లేదు



శ్రీకాకుళం, మహి న్యూస్, సెప్టెంబర్ 18: జిల్లాలోని అన్ని మండలాల్లో ఉపాధి హామీ పథకం కింద మంజూరైన పనుల నిర్వహణను వేగవంతం చేయడంతో పాటు ఆన్‌లైన్ అప్‌లోడింగ్, బిల్లుల చెల్లింపుల ప్రక్రియను క్షేత్రస్థాయిలో వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం పంచాయతీరాజ్, రహదారులు భవనాలు, నీటిపారుదల, ట్రైబల్ ఇంజనీరింగ్ నహా వివిధ శాఖల పరిధిలోని ఉపాధి హామీ పనుల పురోగతిపై అసిస్టెంట్ ఇంజనీర్ల వారీగా కలెక్టర్ సుదీర్ఘ నమీక్షా నమావేశం నిర్వహించారు. ముఖ్యంగా 2024-25, 2025-26 నంవత్సరానికి మంజూరైన పనుల గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో మంజూరైన పనులను ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా త్వరితగతిన పూర్తి చేయాలని, పనులు పూర్తయిన వెంటనే బిల్లులకు నంబంధించిన నమాచారాన్ని ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. స్థానిక నమస్యల వల్ల చేపట్టడానికి వీలు లేనివి, అనలు ఖర్చు నమోదు కాకుండా నిలిచిపోయిన పనులతో పాటు ఇంకా ప్రారంభం కాని పనులను నిబంధనల ప్రకారం వెంటనే ఆన్‌లైన్ వ్యవస్థ నుండి తొలగించాలని కలెక్టర్ సూచించారు. కొత్తూరు, హిరమండలం, మందన, పలాస, సోంపేట, కంచిలి, కవిటి, ఇచ్ఛాపురం, గార, శ్రీకాకుళం, రణస్థలం, లావేరు, బూర్జ నహా జిల్లాలోని అన్ని మండలాల సహాయ ఇంజనీర్లు తమ తమ పరిధిలోని పనులను యుద్ధప్రాతిపదికన పురోగతిలోకి తీసుకురావాలని హెచ్చరించారు. విశ్లేషణ అనంతరం మిగిలిన నిధులను పూర్తిస్థాయిలో నద్వినియోగం చేస్తూ లక్ష్యాలను చేరుకోవాలని పేర్కొన్నారు. ఈ నమీక్షలో డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్, పంచాయతీరాజ్, రహదారులు భవనాలు, ఇరిగేషన్ శాఖల ఇంజనీర్లు, ఏపీవోలు వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టర్లకు అవగాహన సదస్సు



శ్రీకాకుళం, మహి న్యూస్, సెప్టెంబర్ 18: టిఆర్ఈడిఎస్ పై కాంట్రాక్టర్స్ కు అవగాహన నదస్సు శుక్రవారం నిర్వహించారు. మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్ప్రైజెస్ -ర్యాంప్ ట్రైనింగ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో ఎజెడ్ క్వాలిటీ డెవలప్‌మెంట్ కంపెనీ ఆధ్వర్యంలో టిఆర్ఇడిఎస్ కాంట్రాక్టర్స్ కు అవగాహన నదస్సు నిర్వహించారు. టిఆర్ఇడిఎస్‌లో కాంట్రాక్ట్ రిజిస్ట్రేషన్ చేసుకోవడం వలన వారికి ప్రభుత్వం నుండి ఎటువంటి ప్రయోజనం కలుగుతుందనే అంశాలపై ట్రైనింగ్ ప్రోగ్రాం నిర్వహించారు. దీనికి జిల్లా ర్యాంప్ నోడల్ ఆఫీసర్ ఉరిటి సాయికుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

# భారత ఏ జట్టుకు టెక్కలి త్రిపురాన విజయ్ ఎంపిక



టెక్కలి, మహి న్యూస్, సెప్టెంబర్ 18: శ్రీకాకుళం జిల్లా క్రికెట్ చరిత్రలో మరొక స్వర్ణ అధ్యాయం నమోదైంది. టెక్కలికి చెందిన యువ ఆల్ రౌండర్ త్రిపురాన విజయ్ భారత ఏ జట్టుకు ఎంపికయ్యాడు. ఆస్ట్రేలియా ఏ జట్టుతో పుదుచ్చేరిలో ఈ నెల 22వ తేదీ నుంచి జరగనున్న నాలుగు రోజుల రెండు క్రికెట్ మ్యాచ్ కోసం బిసిసిఐ అతడిని భారత జట్టులోకి తీసుకుంది. ఇటీవల ముగిసిన ప్రతిష్టాత్మక దులీప్ ట్రోఫీలో ఆకట్టుకునే ప్రదర్శన చేయడమే కాకుండా, ఐపీఎల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుకు ప్రాతినిధ్యం వహించి తన ఆల్ రౌండ్ నైపుణ్యంతో సత్తా చాటిన విజయ్.. ఇప్పుడు ఏకంగా భారత ఏ జట్టులో చోటు దక్కించుకోవడం విశేషం. ఈ నందర్భంగా రాష్ట్ర వ్యవసాయ, నహకార, పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హర్షం వ్యక్తం చేస్తూ, విజయ్‌ను ప్రశంసించారు: మన శ్రీకాకుళం జిల్లా నుంచి వచ్చిన యువ కెరటం త్రిపురాన విజయ్ భారత ఏ జట్టుకు ఎంపిక కావడం జిల్లా ప్రజలందరికీ ఎంతో గర్వకారణం. పట్టుదల, నిరంతర శ్రమ ఉంటే గ్రామీణ ప్రాంతాల నుంచి కూడా ఉన్నత స్థాయికి ఎదగవచ్చని విజయ్ నిరూపించాడు. ఆస్ట్రేలియా ఏ జట్టుతో జరిగే మ్యాచ్‌లో తన నైపుణ్యంతో రాణించి, త్వరలోనే భారత సీనియర్ జాతీయ జట్టులో కూడా స్థానం నంపాదించాలని ఆకాంక్షిస్తున్నాను అని అన్నారు. టెక్కలి నుంచి భారత ఏ జట్టు స్థాయికి చేరిన విజయ్ విజయం జిల్లాలోని యువ క్రీడాకారులకు ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొంటూ, విజయ్ తండ్రి కృష్ణంరాజును మంత్రి అచ్చెన్నాయుడు శుభాకాంక్షలు తెలిపారు.

# శ్రీ లక్ష్మీ గణపతి స్వామి ఆలయం లో ఘనంగా సామూహిక కుంకుమ పూజ

### భక్తిశ్రద్ధలతో పాల్గొన్న గ్రామ ఆడపడుచులు - ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భక్తులు



తాళ్లరేవు, మహి న్యూస్, సెప్టెంబర్ 18: తాళ్లరేవు: కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం సుంకరపాలెం గ్రామంలోని పురాతన శ్రీ లక్ష్మీ గణపతి స్వామివారి ఆలయంలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సామూహిక కుంకుమ పూజ కార్యక్రమాన్ని శుక్రవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శ్రీ లక్ష్మీ గణపతి వర్తక నంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఆలయ ప్రాంగణాన్ని పూజా కార్యక్రమాలకు అనుగుణంగా ప్రత్యేకంగా అలంకరించారు. ఉదయం నుంచే ఆలయానికి భక్తులు చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు కోనంబట్ల సత్తిబాబు శర్మ బ్రహ్మత్వంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు.



వేద మంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాల నడుమ పూజా కార్యక్రమాలు కొనసాగాయి. గ్రామ ఆడపడుచులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి భక్తిశ్రద్ధలతో సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. గణపతి నవరాత్రుల సందర్భంగా నిర్వహిస్తున్న ఈ సామూహిక పూజ కార్యక్రమంలో మహిళలు సంప్రదాయబద్ధంగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి చేరుకున్న మహిళా భక్తులు స్వామివారిని దర్శించుకుని కుంకుమ పూజలో పాల్గొన్నారు.



పూజా కార్యక్రమం నందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తుల భజనలు, మంత్రోచ్ఛారణలతో ఆలయం మార్మోగింది. శ్రీ లక్ష్మీ గణపతి స్వామివారి ఆలయంలో గణపతి నవరాత్రుల సందర్భంగా ప్రతిరోజూ ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తుల కోసం వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. ఉత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు. సామూహిక కుంకుమ పూజ అనంతరం భక్తులు శ్రీ లక్ష్మీ గణపతి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు నిర్వాహకులు అవసరమైన ఏర్పాట్లు చేశారు. మహిళా భక్తులు కుంకుమ పూజలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ పరిసరాల్లో పూజా కార్యక్రమాలు సజావుగా జరిగేలా నిర్వాహకులు చర్యలు చేపట్టారు. సుంకరపాలెం గ్రామానికి ప్రత్యేక ఆధ్యాత్మిక గుర్తింపు తీసుకొచ్చిన పురాతన శ్రీ లక్ష్మీ గణపతి స్వామివారి ఆలయంలో ప్రతి ఏడాది గణపతి నవరాత్రులను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నట్లు గ్రామస్థులు తెలిపారు. నవరాత్రి ఉత్సవాల నందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఉదయం, సాయంత్రం వేళల్లో భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో మాగాపు శ్రీనివాసరావు, నరహరిశెట్టి వీరబాబు, పెద్దిరెడ్డి విఘ్నేశ్వర రావు, నరహరిశెట్టి శ్రీనివాను, శాఖ వినాయకరావు, కామిరెడ్డి వీరబాబు, పెద్దిరెడ్డి శివన్నారాయణ, కొప్పిశెట్టి బుజ్జి, మాగాపు చంద్రశేఖర్, మాగాపు లోవరాజు, నంతోష్, దయ, ప్రసాద్, గోపి, మరియు సుంకరపాలెం గ్రామానికి చెందిన భక్తులతో పాటు పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు, మహిళలు, శ్రీ లక్ష్మీ గణపతి వర్తక నంఘం నభ్యులు, ఆలయ కమిటీ ప్రతినిధులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు. భక్తుల భాగస్వామ్యంతో సామూహిక కుంకుమ పూజ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# శ్రీ వరసిద్ధి వినాయకునికి గరిక, పెన్నుల పూజ



యానం, మహి న్యూస్, సెప్టెంబర్ 18: యానాం శివారు కనకాలపేట గ్రామంలోని రామాలయం సెంటర్ వద్ద కొలువై ఉన్న శ్రీ వరసిద్ధి వినాయకుని 18వ గణపతి నవరాత్రి మహోత్సవాలలో భాగంగా ఐదవ రోజు విశేష పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు కోణంభట్ల శ్రీరామచంద్రమూర్తి సాయి సతీష్ శర్మ బ్రహ్మత్వంలో విశేష పూజలు జరిగాయి. కనకాల హరిబాబు, జ్యోతి రత్నం దంపతులు తోపాటు పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు పూజల్లో పాల్గొన్నారు. అదేవిధంగా సాయంత్రం ఆలయం వద్ద సామూహిక సహస్ర గరిక పూజ ను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కోన ఆదినారాయణ కుటుంబ సభ్యులచే పెన్నులు పూజను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.బద్రి స్టూడియో అధినేత బద్రి స్వామివారి ఫోటోలను భక్తులకు అందజేశారు. ఈ పూజలలో పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గణపతికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీ వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ప్రతినిధులు, గ్రామ పెద్దలు యువత గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

# డిజిటల్ వ్యవసాయంలో దేశానికే దిక్సూచిగా ఆంధ్రప్రదేశ్



హైదరాబాద్, మహి న్యూస్, సెప్టెంబర్ 18: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సాంకేతికతను రైతుకు చేరువ చేస్తూ, సాగు వ్యయాన్ని తగ్గించి, రైతుల ఆదాయాన్ని పెంచే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగంలో వినూత్న సంస్కరణలు అమలు చేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. ఎల్‌నినో కారణంగా ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఎదురవుతున్నప్పటికీ రైతులకు అండగా నిలుస్తూ డిజిటల్ వ్యవసాయం, పప్పుధాన్యాల స్వయం సమృద్ధి, ఎరువుల పారదర్శక పంపిణీ, పంటల బీమా, మార్కెటింగ్ రంగాల్లో రాష్ట్రాన్ని ముందంజలో నిలుపుతున్నామన్నారు. హైదారాబాద్ లో సౌత్ స్టేట్స్ వ్యవసాయ మంత్రుల సదస్సులో ఆంధ్రప్రదేశ్ తరఫున పాల్గొన్న మంత్రి అచ్చెన్నాయుడు రాష్ట్రంలో అమలు చేస్తున్న రైతు సంక్షేమ కార్యక్రమాలు, వ్యవసాయ రంగంలో తీసుకొచ్చిన సాంకేతిక సంస్కరణలను వివరించారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగానికి కేంద్ర ప్రభుత్వం నిరంతరం అందిస్తున్న సహకారానికి, ముఖ్యంగా కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమం, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## 52.08 లక్షల మంది రైతులకు ఫార్మర్ ఐడిలు

డిజిటల్ అగ్రికల్చర్ మిషన్‌లో భాగంగా అగ్రిస్టాక్ అమల్లో ఆంధ్రప్రదేశ్ వేగంగా ముందుకు సాగుతోందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని సుమారు 60 లక్షల పీఎం-కిసాన్ లబ్ధిదారుల్లో 52.08 లక్షల మందికి ఫార్మర్ ఐడీలు సృష్టించి 86.8 శాతం ప్రగతి సాధించామన్నారు. ఖరీఫ్--2026లో డిజిటల్ పంటల సర్వే ద్వారా సుమారు 68 లక్షల మంది రైతులకు చెందిన 97 లక్షల ఎకరాల పంట విస్తీర్ణాన్ని నమోదు చేశామని తెలిపారు. ఈ డేటాను పంట విస్తీర్ణం, దిగుబడి అంచనాలకు వినియోగిస్తున్నామని, అగ్రిస్టాక్‌ను ఎరువుల పంపిణీ, ఎంఎస్పీ కొనుగోళ్లు, ఉత్పత్తి అంచనాలు, పీఎంఎఫ్బీవై తో అనుసంధానం చేస్తున్నామని వివరించారు.

## ఏపీఏయిమ్స్ 2.0తో 22 శాతం ఎరువుల ఆదా

ఎరువుల పంపిణీలో ఏపీఏయిమ్స్ 2.0 ద్వారా విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. రైతు వివరాలు, కమతం, విస్తీర్ణం, సాగుచేసిన పంట ఆధారంగా శాస్త్రీయ సిఫార్సుల మేరకు యూరియా, డాప్ పంపిణీ చేస్తున్నామన్నారు. ఇప్పటివరకు సుమారు 24.69 లక్షల మంది రైతులు డిజిటల్ విధానంలో ఎరువులు కొనుగోలు చేశారని తెలిపారు. యూరియా విక్రయాలు 31 శాతం, డాప్ విక్రయాలు 32 శాతం తగ్గాయని, యూరియా వినియోగం 6.67 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి సుమారు 4.60 లక్షల మెట్రిక్ టన్నులకు తగ్గిందన్నారు. ఎల్‌నినో కారణంగా సాగు విస్తీర్ణం తగ్గడంతో ఎరువుల వినియోగం 9 శాతం తగ్గగా, ఏపీఏయిమ్స్ 2.0 ద్వారా అక్రమ వినియోగాన్ని అరికట్టి మరో 22 శాతం ఎరువులను ఆదా చేయగలిగామని మంత్రి వివరించారు. కృష్ణా, కాకినాడ జిల్లాల్లో పైలట్‌గా అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వ ఆన్‌లైన్ ఎరువుల యాప్‌ను రబీ 2026--27లో రాష్ట్రవ్యాప్తంగా విస్తరించనున్నట్లు వెల్లడించారు.

## అగ్రీస్టాక్‌కు కేంద్రం మరింత సహకరించాలి

సమగ్ర డిజిటల్ వ్యవసాయ వ్యవస్థ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వ సహకారం కొనసాగించాలని మంత్రి కోరారు. భూ రికార్డుల అనుసంధానంలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించాలని, జియో-రిఫరెన్స్ చేసిన గ్రామ పటాల ధ్రువీకరణను వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. అగ్రిస్టాక్ ఆధారిత కొనుగోళ్లు, పంటల బీమా తదితర సేవల కోసం వివిధ శాఖల మధ్య డేటా అనుసంధానాన్ని మరింత సులభతరం చేయాలని కోరారు.

## ఎల్‌నినోలోనూ పప్పుధాన్యాల్లో 99 శాతం లక్ష్యం

ఎల్‌నినో పరిస్థితులు ఉన్నప్పటికీ పప్పుధాన్యాల సాగులో రాష్ట్రం దాదాపు 99 శాతం లక్ష్యాన్ని సాధించిందని అచ్చెన్నాయుడు తెలిపారు. సాధారణ సాగు విస్తీర్ణం సుమారు 3.4 లక్షల హెక్టార్లు కాగా కంది, మినుము, పెసర పంటల్లో కొన్ని లక్ష్యాలను మించి సాగు నమోదైందన్నారు. పప్పుధాన్యాల ఆత్మనిర్భరత మిషన్ కింద కంది, మినుముల 100 శాతం కొనుగోలుకు భరోసా కల్పిస్తున్నామని చెప్పారు. స్వల్పకాలిక, కరువును తట్టుకునే పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, కూరగాయలు, పశుగ్రాస పంటలను ప్రోత్సహిస్తున్నామని, అవసరమైన పంటలకు ప్రభుత్వపరంగా బైబ్యాక్ భరోసా కల్పించే దిశగా చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.

## రైతుకు గిట్టుబాటు.. వినియోగదారుడికి అందుబాటు

వ్యవసాయం, ఉద్యానవనం, పౌరసరఫరాలు, మార్కెటింగ్ శాఖల సమన్వయంతో రాష్ట్రవ్యాప్తంగా 115 రైతు బజార్లను క్రియాశీలం చేశామని మంత్రి తెలిపారు. సాధారణ రైతు బజార్లతో పాటు మొబైల్, డిజిటల్ రైతు బజార్లను అనుసంధానం చేస్తున్నామన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తూనే నిత్యావసర వస్తువులను ప్రజలకు అందుబాటు ధరల్లో అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

## ఎల్‌నినో ఉపశమనానికి రూ.200 కోట్లు

ఎల్‌నినో పరిస్థితుల్లో రైతులను ఆదుకునేందుకు కంటింజెన్సీ విత్తనాలను 80 శాతం రాయితీపై అందించేందుకు రూ.200 కోట్లు కేటాయించామని అచ్చెన్నాయుడు తెలిపారు. ప్రీ-మాన్‌సూన్ డ్రై సోయింగ్ కింద 32 రకాల విత్తనాలను ప్రోత్సహిస్తున్నామని, తద్వారా భూమిపై పచ్చదనం పెంచడంతోపాటు పశుగ్రాస కొరతను తగ్గించవచ్చన్నారు. అందుబాటులో ఉన్న నీటిని సమర్థంగా వినియోగించేందుకు డ్రిప్ ఇరిగేషన్‌ను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. నీటి కొరత ప్రాంతాల్లో అధిక నీటి అవసరమయ్యే పంటలకు బదులుగా తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహిస్తున్నామన్నారు. ఆగస్టు 7 నుంచి రైతు సేవా కేంద్రాల ద్వారా వ్యవసాయ, సాగునీటి, రెవెన్యూ, అనుబంధ శాఖల సమన్వయంతో క్షేత్రస్థాయిలో ఎల్‌నినో ఉపశమన కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. "ప్రతి రైతు.. ప్రతి పొలం.. ప్రతి పంటను పరిశీలించి రైతుకు అవసరమైన సాంకేతిక సలహాలు అందిస్తున్నాం. ప్రస్తుతం పొలాల్లో ఉన్న పంటలను కాపాడటమే మా మొదటి ప్రాధాన్యం" అని మంత్రి స్పష్టం చేశారు.

## 44 లక్షల బీమా దరఖాస్తులు.. రూ.16 వేల కోట్ల రక్షణ

పంటల బీమా నమోదును ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమంగా చేపట్టడంతో రైతుల నుంచి భారీ స్పందన లభించిందని అచ్చెన్నాయుడు తెలిపారు. మొత్తం 44 లక్షల దరఖాస్తులు అందగా, వీరిలో 18.83 లక్షల మంది రుణ రైతులు, సుమారు 26 లక్షల మంది రుణేతర రైతులు ఉన్నారని చెప్పారు. గత ఏడాది సుమారు 2 లక్షలుగా ఉన్న రుణేతర రైతుల నమోదు ఈ ఏడాది 26 లక్షలకు పెరగడం విశేషమన్నారు. సుమారు 17 లక్షల హెక్టార్లకు దాదాపు రూ.16 వేల కోట్ల బీమా రక్షణ కల్పించామని, మొత్తం ప్రీమియం సుమారు రూ.630 కోట్లు కాగా రైతుల వాటా దాదాపు రూ.270 కోట్లుగా ఉందని వివరించారు.

## బీమా క్లెయిమ్‌లను త్వరగా పరిష్కరించాలి

వర్షాధార వ్యవసాయ కుటుంబాలకు పంటల బీమా అత్యంత కీలకమైన ఆర్థిక భరోసా అని మంత్రి పేర్కొన్నారు. రైతుల బీమా క్లెయిమ్‌లను త్వరితగతిన పరిష్కరించాలని కేంద్రాన్ని కోరారు. పీఎంఎఫ్బీవై, ఆర్డబ్ల్యూబీసీఐఎస్ కింద కేంద్ర ప్రభుత్వ వాటాను సకాలంలో విడుదల చేయడంతోపాటు పెండింగ్ బీమా క్లెయిమ్‌ల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సాంకేతికతను రైతుకు చేరువ చేసి, సాగు వ్యయాన్ని తగ్గించి, ఉత్పాదకతను పెంచి, పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. ప్రకృతి ఎంత సవాల్ విసిరినా రైతును ఒంటరిగా వదిలే ప్రసక్తే లేదు. కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో వ్యవసాయ రంగంలో ఎదురయ్యే ప్రతి సవాల్‌ను అధిగమించి రైతును మరింత బలోపేతం చేస్తాం అని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

# జిల్లాలో మాతా శిశు మరణాలు జరగకుండా చూడాలి

తిరుపతి, మహి న్యూస్, సెప్టెంబర్ 18 : జిల్లాలో మాతా శిశు మరణాలు జరగకుండా ఆరోగ్య సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి బాలకృష్ణ నాయక్ ఆదేశించారు. ఈరోజు ఉదయం స్థానిక డిఎంహెచ్ఓ కార్యాలయం నందు జిల్లాలో ఆగస్టు నెలలో జరిగిన ఆరు శిశు మరణాలు మరియు ఒక్క మాతృ మ రణంపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బాలకృష్ణ నాయక్, కమిటీ సభ్యులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మాతా శిశు మరణాల పట్ల వైద్యాధికారులు ,సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపాలని,బాల్య వివాహాల వలన, టీనేజి ప్రెగ్నెన్సీ సమయంలో కలిగే ఆరోగ్య సమస్యలు గురించి ఆశ వర్కర్లు, ఏ.ఎన్.ఎం.లు , శిశు సంక్షేమ శాఖా సిబ్బంది అవగాహన కల్పించాలి అని అన్నారు. మహిళ గర్భం దాల్చినప్పటి నుంచి పోషకారం లోపం లేకుండా చూడాలని, ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు , వైద్య అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి ఎప్పటికప్పుడు వారి ఆరోగ్య స్థితిగతులను పరిశీలిస్తూ ప్రసూతి సమయం లో జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి హై రిస్క్ కేసుల పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టి సాదారణ ప్రసవాలు జరిగేలా చూడాలని సూచించారు . ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డాక్టర్ ఆనందమూర్తి డి.ఐ.ఓ డా. శాంత కుమారి, డిపిఎమ్ఓ డాక్టర్ తులసీదాస్, డి పి హెచ్ ఎన్ ఓ మంజుల, వైద్యం అందించిన మెటర్నిటీ హాస్పిటల్ ,రుయా హాస్పిటల్ డాక్టర్లు ,ప్రైవేటు ఆసుపత్రుల డాక్టర్లు ,శిశు మరణాలు జరిగిన పెనగలూరు , దామినేడు, గోవిందపాలెం, భాకరాపేట, తంబళ్ళవారిపల్లి, మాతృ మరణం జరిగిన తారకరామ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ఎంఎల్ హెచ్ పి లు, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని అధికారులకు సూచన

చిత్తూరు, మహి న్యూస్, సెప్టెంబర్ 18: కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని రాష్ట్ర రవాణా, క్రీడలు మరియు యువజన వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్వామివారిని దర్శించుకుని జిల్లా ఇన్చార్జి మంత్రిగా స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆలయానికి చేరుకోగా దేవస్థానం అధికారులు, అర్చకులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. స్వామివారి దర్శనం అనంతరం అర్చకులు మంత్రికి వేదాశీర్వచనం అందించి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని అధికారులకు సూచించారు. కాణిపాకం ఆలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని వెల్లడించారు. భక్తిశ్రద్ధలతో స్వామివారి ఉత్సవాలు నిర్వహించేందుకు దేవస్థానం అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా జరుగుతున్న నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవస్థానం అధికారులు అన్ని ఏర్పాట్లు చేపట్టాలని అన్నారు. ఈ సందర్భంగా ఎం పి దగ్గుమల్ల ప్రసాద్ రావు మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. పెద్ద సంఖ్యలో తరలివచ్చే భక్తులకు దర్శనం, తాగునీరు, ప్రసాదాల పంపిణీ, పారిశుద్ధ్యం తదితర సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం పి దగ్గుమల్ల ప్రసాద్ రావు, చిత్తూరు ఎం ఎల్ ఏ గురుజాల జగన్ మోహన్, పూతలపట్టు ఎం ఎల్ ఏ మురళి మోహన్,ఆలయ ఈ ఓ పెంచల కిశోర్, ఆలయ చైర్మన్, దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యులు, దేవస్థానం అధికారులు, అర్చకులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## చిత్తూరు జిల్లాలో సెర్ప్ బ్యాంకు లింకేజీ, జీవనోపాధి కార్యక్రమాలపై ఉన్నతాధికారుల పర్యటన

చిత్తూరు, సెప్టెంబరు 18 (మహి న్యూస్): చిత్తూరు జిల్లాలో రెండు రోజుల పర్యటనలో భాగంగా సెర్ప్ బ్యాంకు లింకేజీ డైరెక్టర్ హరి ప్రసాద్, పిడి డిఆర్డిఎ బి. శ్రీదేవి, ఐబి అడిషనల్ డైరెక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, లైవ్‌స్టాక్ డైరెక్టర్ కులశేఖర్, ఐబి ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ రమేష్ తదితరులు జిల్లాలోని వివిధ మండలాలు, గ్రామ సంఘాల్లో అమలవుతున్న జీవనోపాధి, అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా తవణంపల్లి మండలం నలిసెట్టిపల్లి గ్రామం, గంగవరం మండలంలోని శ్రీ సాయి గ్రామ సమాఖ్య (విఒ) పరిధిలో సంఘ సభ్యులతో ముఖాముఖిగా మాట్లాడి, ప్రభుత్వం అమలు చేస్తున్న ఆదాయాభివృద్ధి కార్యక్రమాల ద్వారా వారికి కలుగుతున్న ప్రయోజనాలను, కార్యక్రమాల అమలు తీరును పరిశీలించారు. సంఘ సభ్యులు పొందిన బ్యాంకు లింకేజీ, ఉన్నతి, శ్రీనిధి, కమ్యూనిటీ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ (సిఐఎఫ్) తదితర ఆర్థిక సహాయాల వినియోగం, వాటి ద్వారా చేపట్టిన జీవనోపాధి కార్యక్రమాలపై వివరాలు తెలుసుకున్నారు. పేద మహిళా సంఘ సభ్యులకు స్థిరమైన ఆదాయ వనరులు కల్పించేందుకు నిర్దేశించిన లక్ష్యాలను తప్పనిసరిగా పూర్తి చేసి, ఆదాయాభివృద్ధి కార్యక్రమాల అమలులో చిత్తూరు జిల్లా ముందంజలో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతర్గత పొదుపులు, రుణాల వినియోగం, ఆక్వాకల్చర్ (కోరమీనుల పెంపకం), మహిళా ఎంటర్‌ప్రైజెస్, పిఎమ్ఎఫ్ఎమ్ఇ, పిఎమ్ఇజిపి వంటి పథకాల ద్వారా మహిళా సంఘ సభ్యులకు ఉపాధి, ఆదాయ అవకాశాలను మరింతగా పెంచే అంశాలపై చర్చించారు. అలాగే సంఘ సభ్యులకు ఇన్సూరెన్స్, లైవ్‌స్టాక్ ఇన్సూరెన్స్, పాల ప్రగతి కేంద్రాల అభివృద్ధి, ఫామ్ మరియు నాన్‌ఫామ్ జీవనోపాధి కార్యక్రమాలు, ఆస్తుల అసెట్ ట్యాగింగ్, పుస్తకాల నిర్వహణ, మొబైల్ యాప్ ద్వారా రుణ అభ్యర్థన నమోదు, రుణాల రీపేమెంట్ విధానం తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో సమీక్షించారు. ఇ-కెవైసి వివరాలను ఎన్ఆర్ఎల్ఎమ్ పోర్టల్‌లో ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని సూచించారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా జిల్లాస్థాయి, మండలస్థాయి వెలుగు సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి, మహిళా సంఘాల ఆర్థిక అభివృద్ధి, జీవనోపాధి కార్యక్రమాల పురోగతి, బ్యాంకు లింకేజీ, రుణాల రీపేమెంట్, బీమా, ప్రభుత్వ పథకాల అమలు తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. మహిళా సంఘ సభ్యులకు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక, జీవనోపాధి అవకాశాలను సద్వినియోగం చేయించి వారి ఆదాయాలను పెంచేలా క్షేత్రస్థాయి సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

## ఈనెల 25న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

### 1--19 ఏళ్ల వయస్సు గల 3,10,910 మంది విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

చిత్తూరు, సెప్టెంబరు 18 (మహి న్యూస్): జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా ఈనెల 25వ తేదీన జిల్లా వ్యాప్తంగా ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి నాగ శేష భూషణ్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం చిత్తూరు కలెక్టరేట్‌లోని డి.ఆర్.ఓ. మోహన్ కుమార్ ఛాంబర్‌లో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ జిల్లాలోని 4,484 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, కళాశాలల్లో 1 సంవత్సరం నుంచి 19 సంవత్సరాల వయస్సు గల 3,10,910 మంది పిల్లలు, విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

**మాత్రల మోతాదు వివరాలు:**

**1** నుంచి **2** సంవత్సరాల వయస్సు: **200** మి.గ్రా. (**400** మి.గ్రా. మాత్రలో సగం)

**2** నుంచి **19** సంవత్సరాల వయస్సు: **400** మి.గ్రా. (ఒక పూర్తి మాత్ర)

పిల్లల్లో పౌష్టికాహార లోపం, రక్తహీనతను నివారించడం, నులిపురుగుల వల్ల కలిగే ఆరోగ్య సమస్యలను అరికట్టడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. డి.ఆర్.ఓ. మోహన్ కుమార్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. విద్యాశాఖ, సమగ్ర శిక్ష, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, మున్సిపల్ కమిషనర్లు, 104, 108 సిబ్బంది, వెల్ఫేర్ శాఖ, ఇంటర్మీడియట్ విద్యాశాఖ, జడ్పీ సీఈఓ, సమాచార పౌర సంబంధాల శాఖ (ఐ అండ్ పిఆర్), గ్రామీణ నీటి సరఫరా (ఆర్‌డబ్ల్యూఎస్), గ్రామ సచివాలయాల అధికారులు పరస్పర సమన్వయంతో కార్యక్రమాన్ని నాణ్యతతో నిర్వహించి విజయవంతం చేయాలని సూచించారు. అర్హులైన పిల్లలు, విద్యార్థులందరికీ నిర్ణీత మోతాదులో ఆల్బెండజోల్ మాత్రలు అందేలా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో వివిధ శాఖలకు చెందిన లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐల్లో ఆరోవ దఫా ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

చిత్తూరు, మహి న్యూస్, సెప్టెంబరు 18: చిత్తూరు జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పారిశ్రామిక శిక్షణ సంస్థలు (ఐటీఐ)ల్లో ఆరోవ దఫా ప్రవేశాల కోసం దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ మరియు కన్వీనర్ యం. రవీంద్ర రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తమకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐల్లో ప్రవేశాల కోసం 18.09.2026 నుంచి 22.09.2026 మధ్యాహ్నం 1.00 గంటల వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అభ్యర్థులు itiadmissions.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు 22.09.2026న మధ్యాహ్నం 2.00 గంటలలోపు సర్టిఫికెట్ల వెరిఫికేషన్ నిర్వహించబడుతుందని తెలిపారు. అనంతరం అదే రోజు మధ్యాహ్నం 2.30 గంటలకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఇంటర్వ్యూకు హాజరు కావాలని సూచించారు.

**కౌన్సెలింగ్ తేదీ: 22.09.2026**

**ప్రభుత్వ ఐటీఐలు: 22.09.2026**

**ప్రైవేట్ ఐటీఐలు: 22.09.2026**

ప్రవేశాలకు సంబంధించిన ఇతర వివరాల కోసం 6302634177, 9440738121, 9182590869 సెల్ నంబర్లను సంప్రదించవచ్చని ప్రిన్సిపాల్ మరియు కన్వీనర్ యం. రవీంద్ర రెడ్డి తెలిపారు.

వెబ్‌సైట్: itiadmissions.ap.gov.in

# ప్రభుత్వ పథకాల అమలులో బ్యాంకర్లు, ప్రభుత్వ శాఖల సమన్వయం అత్యంత కీలకం

### జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



కాకినాడ, మహి న్యూస్, సెప్టెంబర్ 18: బ్యాంకు రుణాలతో ముడిపడి ఉన్న ప్రభుత్వ పథకాల మంజూరులో బ్యాంకర్లు,ప్రభుత్వ శాఖలు పూర్తి సమన్వయంతో వ్యవహరించి సమాజ అభివృద్ధిలో కీలక భూమిక పోషించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ స్పష్టం చేశారు శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి జూన్ 30 తో ముగిసిన మొదటి త్రైమాసికానికి సంబంధించిన పురోగతి, రెండవ త్రైమాసిక కార్యాచరణ అమలు తీరుపై జిల్లా స్థాయి సమీక్షా కమిటీ , జిల్లా స్థాయి సంప్రదింపుల కమిటీ సమావేశాలు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ జి.హెచ్.ఎన్.వి.ప్రసాద్ సమర్పించిన నివేదిక ఆధారంగా జిల్లా కలెక్టర్ జిల్లా లోని బ్యాంకర్ల పనితీరు,వివిధ పథకాలకు రుణాల కల్పన, కేంద్ర ప్రాయోజిత పథకాల అమలు,ఆర్థిక సమ్మిళిత కార్యక్రమాల పురోగతిపై సమగ్రంగా సమీక్షించారు. ప్రధాన మంత్రి జన్-ధన్ యోజన,ప్రధాన మంత్రి ఉపాధి కల్పన పీఎం విశ్వకర్మ యోజన పీఎం సూర్య ఘర్ పథకాలు, జిల్లా వార్షిక క్రెడిట్ ప్లాన్ అమలు పురోగతి, నిర్దేశిత త్రైమాసిక లక్ష్యాలను శాఖల వారీగా సాధించిన ప్రగతిని బ్యాంకు బ్రాంచీల వారీగా సమీక్షించారు. గత సమావేశ నిర్ణయాలపై తీసుకున్న చర్యలను ఎల్.డి.ఎంవివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రాధాన్యతా రంగాలైన వ్యవసాయం,పారి శ్రామిక అభివృద్ధి,ఎం.ఎస్. ఎం.ఇ, ఇతర ఉత్పాదక రంగాలకు బ్యాంకు రుణాల అనుసంధానాన్ని మరింత పెంచాలని, అర్హత కలిగిన వివిధ పథకాల దరఖాస్తుల ను బ్యాంకులు త్వరితగతిన పరిశీలించి, మంజూరు చేసిన రుణాలను సకాలం లో లబ్ధిదారులకు అందించాలని,ప్రభుత్వ ప్రాయోజిత పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ సకా లంలో చేరేలా బ్యాంకులు, సంబంధిత ప్రభుత్వ శాఖలు పరస్పర సమన్వయం తో నిరంతర పర్యవేక్షణతో పని చేయాలని ఆదేశించారు. వ్యవసాయ పంట రుణాలు, వ్యవసాయ అనుబంధ రంగాలైన పాడి, పశు సంవర్ధక, మత్స్య, ఉద్యానవనం, రైతు ఉత్పత్తి దారుల సంఘాలకు రుణ సదుపాయాలు, వ్యవసాయ మౌలిక వసతులకు రుణాలు, కౌలు రైతు భరోసా కార్డుల ఆధారంగా రైతులకు పంట రుణాల మంజూరు, అర్హులైన రైతులకు రుణ సదుపాయాలు అందించడంలో ఎదురవుతున్న సమస్యలపై చర్చించి పరిష్కార దిశగా పలు సూచనలు చేశారు. మహిళా స్వయం సహాయక సంఘాలు, యువత స్వయం ఉపాధి, మత్స్యకారులు, చిన్న వ్యాపారులకు రుణ సదు పాయాలు, ప్రభుత్వ పథకాల రుణ లక్ష్యాల సాధన వంటి అంశాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, అర్హులైన లబ్ధిదా రుల రుణ దరఖాస్తులను అన వసరంగా పెండింగ్‌లో ఉంచ రాదని, ప్రభుత్వ శాఖలు సిఫార్సు చేసిన అర్హతగల దరఖాస్తులను నిబంధనల ప్రకారం సకాలంలో పరిష్కరిం చాలని స్పష్టం చేశారు. ప్రభు త్వం నిర్దేశించిన లక్ష్యాలను నిర్దేశత సమయంలో బ్యాంకర్లు అధికారులు సమన్వయం తో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు ఈ సమావేశంలో ఎమ్మెల్సీ శ్రీమతి కర్రి పద్మశ్రీ మాట్లా డుతూ, ప్రభుత్వాలు అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పీఎం సూర్య ఘర్, ఆవశ్యకతపై గ్రామస్థాయిలో విస్తృత అవగాహన పెంపొందించి ఆ దిశగా రాయితీలతో ప్రోత్స హించి సద్వినియోగపరుచు కునేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం , పీఎం విశ్వకర్మ తదితర కేంద్ర ప్రాయోజిత కార్యక్రమాల ద్వారా సమాజ అభివృద్ధికి బ్యాంకర్లు, ప్రభుత్వ శాఖలు పూర్తి సమన్వయంతో వ్యవహ రించాలన్నారు. నాబార్డ్ ద్వారా గ్రామీణాభివృద్ధికి తోడ్పాటు అందించాలని, ప్రస్తుతం ఉన్న ఎల్-నినో ప్రభావాన్ని ఎదుర్కొనే దిశగా ప్రత్యామ్నాయ కార్య క్రమాల ద్వారా ప్రజలను ఆదు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ హెడ్ బి.జి.ఆర్. నాయుడు, ఆర్.బి.ఐ ,ఆర్.ఎం రామకృష్ణ, డీఆర్డీఏ, పీడీ : జి. శ్రీనివాస రావు, మెప్మా పీడీ శైలజ, నాబార్డ్ డిడిఎం స్వామి నాయుడు , వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు, బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు..

# సుంకరపాలెంలో బైపాస్ లో ఘనంగా గణపతి హోమం

### భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు..
### హోమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు

తాళ్లరేవు, మహి న్యూస్, సెప్టెంబర్ 18: సుంకరపాలెం: కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం సుంకరపాలెం బైపాస్ ప్రధాన కూడలిలో శ్రీ లక్ష్మీ గణపతి వరసిద్ధి వినాయక వర్తక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 12వ గణపతి నవరాత్రి మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఐదో





రోజు శుక్రవారం గణపతి హోమాన్ని వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. స్వామివారికి విశేష అభిషేకాలు, అలంకరణలు నిర్వహించి భక్తులు దర్శించుకున్నారు. గణనాథుడికి వివిధ రకాల పుష్పాలతో పూజలు నిర్వహించి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం శాస్త్రోక్తంగా గణపతి హోమ కార్యక్రమాన్ని నిర్వహించారు. హోమంలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు, మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, ఐ.పోలవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సాగి సూరిబాబు రాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఆలయానికి చేరుకున్న వారికి నిర్వాహకులు, వర్తక సంఘం సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి హోమంలో పాల్గొని పూర్ణాహుతి కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. గణపతి హోమం సందర్భంగా ఆలయ ప్రాంగణం వేద మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాలు, భక్తుల గణపతి నామస్మరణతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. హోమాగ్నికి భక్తులు సమర్పించిన ఆహుతులతో పరిసర ప్రాంతమంతా భక్తిమయంగా మారింది. గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజు ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తుండటంతో సుంకరపాలెం బైపాస్ ప్రధాన కూడలి భక్తులతో సందడిగా కనిపిస్తోంది. గణపతి నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న పూజా కార్యక్రమాలకు గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుంటున్నారు. కుటుంబ సమేతంగా ఆలయానికి చేరుకున్న భక్తులు ప్రత్యేక పూజల్లో పాల్గొని వినాయకుడి కృపకు పాత్రులయ్యారు. శ్రీ లక్ష్మీ గణపతి వరసిద్ధి వినాయక వర్తక సంఘం ఆధ్వర్యంలో ఉత్సవాలను భక్తులకు ఎలాంటి



అసౌకర్యం కలగకుండా నిర్వహిస్తున్నారు. ఐదో రోజు గణపతి హోమ కార్యక్రమంలో వర్తక సంఘం సభ్యులు, ఉత్సవ నిర్వాహకులు, స్థానికులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. నవరాత్రి ఉత్సవాలు మున్ముందు మరిన్ని ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో కొనసాగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# పంట పొలాలకు 'ఎత్తిపోతల' జీవకళ

### రైతుల పొలాలకు సాగునీరు అందించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

కోటబొమ్మాళి, మహి న్యూస్, సెప్టెంబర్ 18: టెక్కలి నియోజకవర్గంలోని ఎత్తిపోతల పథకాలకు పునర్వైభవం తీసుకొచ్చి, చివరి ఎకరం వరకు సాగునీరు అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురై నిర్వీర్యమైన ఎత్తిపోతల పథకాలను తిరిగి గాడిలో పెట్టేందుకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రూ.8.65 కోట్ల నిధులు మంజూరు చేయించామని చెప్పారు. ప్రస్తుతం ఆయా పథకాల పునరుద్ధరణ, ఆధునీకీకరణ పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఈ పనులు పూర్తయితే నియోజకవర్గంలోని 14 ఎత్తిపోతల పథకాల పరిధిలో 18,220 ఎకరాల ఆయకట్టుకు మరింత సమర్థంగా సాగునీరు అందే అవకాశం ఏర్పడుతుందని పేర్కొన్నారు.



**అధికారంలోకి రాగానే రూ.78 లక్షలతో చర్యలు**

గత వైకాపా ప్రభుత్వ హయాంలో సరైన పర్యవేక్షణ లేక నియోజకవర్గంలోని పలు ఎత్తిపోతల పథకాల వద్ద విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లలోని రాగి పరికరాలు, ఇతర యంత్ర సామగ్రి చోరీకి గురై పథకాలు నిర్వీర్యమయ్యాయని మంత్రి తెలిపారు. సాగునీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ సమస్యను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి రూ.78 లక్షల నిధులు మంజూరు చేయించామని తెలిపారు. ఆ నిధులతో అవసరమైన మరమ్మతులు చేపట్టి ఎత్తిపోతల పథకాలను తిరిగి వినియోగంలోకి తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టామన్నారు.

**మరో రూ.7.87 కోట్లతో ఆధునీకీకరణ**

ఎత్తిపోతల పథకాలను కేవలం మరమ్మతులతో సరిపెట్టకుండా పూర్తిస్థాయిలో ఆధునీకరించి ఆయకట్టుకు సాగునీటి సామర్థ్యాన్ని మెరుగుపరచాలనే లక్ష్యంతో 2026లో మరో రూ.7.87 కోట్ల నిధులు మంజూరు చేయించామని అచ్చెన్నాయుడు తెలిపారు. ఇందులో కోటబొమ్మాళి మండలంలోని కొండపేట ఎత్తిపోతల పథకానికి రూ.3.77 కోట్లు, టెక్కలి మండలంలోని మదనగోపాలసాగరం ఎత్తిపోతల పథకానికి రూ.4.10 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. ఈ నిధులతో నూతన పైప్‌లైన్ల నిర్మాణం, ఆయకట్టు విస్తరణతో పాటు అవసరమైన ఆధునీకీకరణ పనులు ప్రస్తుతం వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు వీలైనంత త్వరగా పూర్తి చేసి రైతులకు పూర్తిస్థాయి ప్రయోజనం అందేలా అధికారులకు ఆదేశాలు ఇచ్చామని చెప్పారు.

**14 పథకాలు.. 18,220 ఎకరాల ఆయకట్టు**

టెక్కలి నియోజకవర్గ పరిధిలోని ఎత్తిపోతల పథకాల ద్వారా వేలాది ఎకరాలకు సాగునీరు అందించే సామర్థ్యం ఉందని మంత్రి తెలిపారు. కోటబొమ్మాళి మండలంలో 11 పథకాల కింద 13,650 ఎకరాలు, టెక్కలిలో 2 పథకాల కింద 4,100 ఎకరాలు, నందిగాంలో ఒక పథకం కింద 470 ఎకరాలు కలిపి మొత్తం 14 ఎత్తిపోతల పథకాల పరిధిలో 18,220 ఎకరాల ఆయకట్టు ఉన్నాయని. వీటి ద్వారా సుమారు 15 వేల మందికి పైగా రైతులకు ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు.

**రైతు పొలానికి నీరందించడమే మా లక్ష్యం**

ఎత్తిపోతల పథకాలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే వరితో పాటు మొక్కజొన్న, రాగి, వేరుశనగ, కూరగాయలు, ఇతర వాణిజ్య పంటల సాగుకు మరింత భరోసా లభిస్తుందని అచ్చెన్నాయుడు తెలిపారు. సాగునీటి సౌకర్యాలను బలోపేతం చేయడం ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచడంతో పాటు వ్యవసాయంపై ఆధారపడిన కుటుంబాలకు స్థిరమైన జీవనోపాధి కల్పించాలన్నదే తమ లక్ష్యమన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో మూలనపడిన ఎత్తిపోతల పథకాలకు కూటమి ప్రభుత్వం పునర్జీవం పోస్తోంది. రూ.8.65 కోట్లతో చేపట్టిన పనులు ప్రస్తుతం కొనసాగుతున్నాయి. పనులను త్వరితగతిన పూర్తి చేసి 18 వేల ఎకరాలకు పైగా ఆయకట్టుకు సాగునీరు అందేలా చర్యలు తీసుకుంటున్నాం. రైతు పొలానికి నీరు చేరాలి.. పంట పండాలి..




రైతు కుటుంబం ఆనందంగా ఉండాలన్నదే మా ప్రభుత్వ లక్ష్యం" అని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

# కనకాలపేటలో ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు

యానాం:, మహి న్యూస్,సెప్టెంబర్ 18: కేంద్రపాలిత ప్రాంతమైన యానం శివారు కనకాలపేట గ్రామంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 76వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా



గ్రామంలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ప్రధాని నరేంద్ర మోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. దేశ ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ ప్రజా సంక్షేమం, దేశ అభివృద్ధి, సాంకేతిక రంగం, మౌలిక వసతుల అభివృద్ధి వంటి అంశాలకు ప్రాధాన్యతనిస్తూ పాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు. భారతదేశాన్ని ప్రపంచ వేదికపై మరింత బలోపేతం చేసే దిశగా ఆయన తీసుకుంటున్న చర్యలను వారు ప్రస్తావించారు. దేశ కీర్తి, ప్రతిష్టలు అంతర్జాతీయ స్థాయిలో మరింత ఉన్నతంగా నిలిచేలా మోదీ నాయకత్వంలో భారత్ ముందుకు సాగుతోందని వారు అభిప్రాయపడ్డారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని, ప్రజల సంక్షేమం మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. దేశ యువతకు మరిన్ని అవకాశాలు లభిస్తూ, భారతదేశం అన్ని రంగాల్లో మరింత పురోగతి సాధించాలని కోరుకున్నారు. మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయనకు ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోన కొండబాబు, హంసాని రామ లక్ష్మణుడు, కనకాల సత్తిబాబు, కోన సుబ్బారావు, కోన చిన్న సత్తయ్య, కోన మురళి, తవల బాబులు, గొర్రెల రాజేష్, మద్దింశెట్టి ఏసు తదితరులు పాల్గొన్నారు. వీరితో పాటు గ్రామానికి చెందిన యువత, గ్రామ పెద్దలు, అభిమానులు, స్థానికులు అధిక సంఖ్యలో హాజరై ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది. మోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ పలువురు తమ అభిమానాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమాన్ని నిర్వాహకులు విజయవంతంగా నిర్వహించారు.



RNI : APTEL/25/A0108
www.mahinewsindia.com
epaper: https://epaper.mahinewsindia.com
తెలుగు దినపత్రిక

# పిఎండిఎస్‌తో పలు పంటల సాగు.. రైతుకు నిరంతర ఆదాయం

### రైతులకు ఆదర్శంగా పెంచికలపాడు రైతు పురుషోత్తం ఆచార్య

### పలు పంటలతో నిరంతర ఆదాయం పొందుతున్న రైతు



కర్నూలు, సెప్టెంబర్ 18: (మహి న్యూస్): ప్రీ-మాన్సూన్ డ్రై సోయింగ్ విధానాన్ని అవలంబించి పలు రకాల పంటలు సాగు చేయడం ద్వారా రైతులు ఏడాది పొడవునా నిరంతర ఆదాయం పొందవచ్చని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి తెలిపారు. గూడూరు మండలం పెంచికలపాడు గ్రామానికి చెందిన రైతు పురుషోత్తం ఆచార్య ఈ విధానంలో పంటలు సాగు చేస్తూ ఇతర రైతులకు ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. శుక్రవారం పెంచికలపాడు గ్రామంలో రైతు పురుషోత్తం ఆచార్య తన మూడు ఎకరాల పొలంలో గ్రావీణా విధానంలో సాగు చేస్తున్న పంటలను కలెక్టర్ పరిశీలించారు. ప్రధాన పంటగా మునగతో పాటు అంతర పంటలుగా గోరుచిక్కుడు, బంతి పూలు, టమాటో తదితర పంటలను సాగు చేస్తున్న రైతుతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొంటూ అందుబాటులో ఉన్న ప్రతి నీటి బొట్టును సద్వినియోగం చేసుకోవడంతో పాటు రైతులకు స్థిరమైన ఆదాయం అందేలా పిఎండిఎస్ విధానాన్ని విస్తృతంగా ప్రోత్సహించాలని అధికారులను ఆదేశించారు. ఒకే పంటపై ఆధారపడకుండా వివిధ రకాల పంటలను సాగు చేయడం ద్వారా వేర్వేరు సమయాల్లో దిగుబడులు పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. గోరుచిక్కుడు పంటలో ప్రతి పది రోజులకు రెండు సార్లు దిగుబడి వస్తోందని, ఒక్కోసారి సుమారు మూడు క్వింటాళ్ల దిగుబడి లభిస్తోందని రైతు పురుషోత్తం ఆచార్య కలెక్టర్‌కు వివరించారు. ప్రస్తుతం క్వింటాకు సుమారు రూ.4 వేల ధర లభిస్తుండటంతో మంచి ఆదాయం వస్తోందని తెలిపారు. మునగ పంట కూడా ఆరు నెలల్లోనే కాపుకొచ్చిందని వివరించారు. పిఎండిఎస్ విధానంలో విత్తన గుళికలు (సీడ్ బాల్స్) తయారు చేసి విత్తుకోవాలని కలెక్టర్ సూచించారు. వివిధ పంటలను సాగు చేయడం ద్వారా దిగుబడులు వేర్వేరు సమయాల్లో అందుబాటులోకి వచ్చి నెలకు సుమారు రూ.15 వేల నుంచి రూ.20 వేల వరకు నిరంతర ఆదాయం పొందే అవకాశం ఉంటుందని వివరించారు. నీటి సదుపాయం లేని రైతులు సైతం గ్రావీణా విధానాన్ని అనుసరించి పంటలు సాగు చేసుకోవచ్చని తెలిపారు. ఈ విధానం ద్వారా పశువులకు అవసరమైన మేతను పొందడంతో పాటు అదనపు మేతను విక్రయించి ఆదాయం పొందవచ్చన్నారు. రైతుల సాగు ఖర్చులు, అప్పుల భారాన్ని తగ్గించడమే పిఎండిఎస్ విధానం ప్రధాన లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో డ్వామా పీడీ నరసింహారెడ్డి, ప్రకృతి వ్యవసాయ అధికారి మాధురి, గూడూరు తహసీల్దార్ వెంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.





# ఆదోనిలో ప్రశాంతంగా గణేష్ నిమజ్జనోత్సవం

### భద్రతా ఏర్పాట్లు, నిమజ్జన శోభాయాత్రను కాలినడకన పరిశీలించిన జిల్లా ఎస్పీ

### నిమజ్జన ఘాట్ వద్ద పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశం

### ప్రజలు, ఉత్సవ కమిటీలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి



కర్నూలు, సెప్టెంబర్ 18: (మహి న్యూస్): ఆదోని పట్టణంలో శుక్రవారం నిర్వహించిన గణేష్ నిమజ్జనోత్సవం సందర్భంగా భద్రతా ఏర్పాట్లను కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పరిశీలించారు. నిమజ్జన శోభాయాత్ర మార్గంలో కాలినడకన పర్యటించి పోలీసు బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముందుగా ఆదోని రెండో పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన నిఘా కెమెరాల నియంత్రణ కేంద్రాన్ని ఎస్పీ పరిశీలించారు. అక్కడి నుంచి పట్టణంలోని ప్రధాన కూడళ్లు, నిమజ్జన శోభాయాత్ర సాగే మార్గాల్లో ఏర్పాటు చేసిన నిఘా కెమెరాల దృశ్యాలను పరిశీలించి భద్రతా పరిస్థితిని సమీక్షించారు. అనంతరం నిమజ్జన శోభాయాత్ర మార్గంలో కాలినడకన పర్యటించిన ఎస్పీ భద్రతా ఏర్పాట్లు, పోలీసు బందోబస్తు, వాహనాల రాకపోకల నియంత్రణను స్వయంగా పరిశీలించారు. ఆదోని సమీపంలోని చిన్న హరివాణం వద్ద ఎల్లెల్సీ కాలువపై ఏర్పాటు చేసిన వినాయక నిమజ్జన ఘాట్‌ను పరిశీలించారు. ఘాట్ వద్ద విధుల్లో ఉన్న పోలీసు సిబ్బందికి పలు సూచనలు చేశారు. విగ్రహాల నిమజ్జనం పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, ప్రమాదాలు చోటుచేసుకోకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. శోభాయాత్ర మార్గాల్లో ప్రజలు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించాలని సూచించారు. ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో సజావుగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. గణేష్ నిమజ్జనోత్సవం ప్రశాంతంగా, విజయవంతంగా జరిగేందుకు ప్రజలు, ఉత్సవ కమిటీ నిర్వాహకులు పోలీసు శాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో డీఎస్పీ ఉపేంద్రబాబు, సీఐలు మధుసూదన్‌రావు, కేశవరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, నల్లప్ప, ఇన్స్పెక్టర్ ఎస్ఐ మహేష్‌కుమార్, ప్రత్యేక పోలీసు బృందాలు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.







# రెండు చోట్ల గణేష్ నిమజ్జనానికి ఏర్పాట్లు

### భక్తులకు అనుకూలమైన చోట నిమజ్జనం చేసుకునే అవకాశం

### వినాయక ఘాట్, నన్నూరు టోల్‌గేట్ వద్ద హంద్రీ నదిలో ఏర్పాట్లు

### 600 మీటర్ల మేర నీటిని నిల్వ చేసేందుకు అడ్డుకట్టలు



కర్నూలు, సెప్టెంబర్ 18: (మహి న్యూస్): నగరంలోని గణేష్ విగ్రహాల నిమజ్జనానికి రెండు ప్రాంతాల్లో ఏర్పాట్లు చేస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. భక్తులు తమకు అనుకూలమైన ప్రాంతంలో నిమజ్జనం చేసుకునేలా ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. శుక్రవారం ఆయన వినాయక ఘాట్‌తో పాటు నన్నూరు టోల్‌గేట్ సమీపంలోని హంద్రీ నది వద్ద జరుగుతున్న ఘాట్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. సుంకేసుల జలాశయం అడుగంటడంతో నిమజ్జనానికి నీటి కొరత ఏర్పడిందన్నారు. భక్తుల మనోభావాలు, విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకుని సాధ్యాసాధ్యాలను పరిశీలించిన అనంతరం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. కేసీ కెనాల్ వినాయక ఘాట్ వద్ద అశోక్‌నగర్ పంప్‌హౌస్‌లో శుద్ధి ప్రక్రియలో భాగంగా వెలువడే శుద్ధి చేసిన నీటిని తరలించి, సుమారు 600 మీటర్ల మేర నీటిని నిల్వ చేసుకునేలా అడ్డుకట్టలు నిర్మించినట్లు వివరించారు. అదే సమయంలో నీటి ప్రవాహం లేని పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని నన్నూరు టోల్‌గేట్ సమీపంలోని హంద్రీ నదిలోనూ నిమజ్జనానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులు తమ అభీష్టం మేరకు ఈ రెండు ప్రాంతాల్లో ఏదో ఒక చోట నిమజ్జనం చేసుకోవచ్చని స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో ఎస్ఈ రమణమూర్తి, ఎంఈ మనోహర్‌రెడ్డి, డీఈఈలు నరేష్, శ్రీనివాసన్ తదితరులు పాల్గొన్నారు.





# లక్ష్యం.. క్రమశిక్షణ.. కృషి.. విద్యార్థుల విజయానికి కీలకం

### పదో తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రణాళికాబద్ధంగా చదవాలి

### మొబైల్‌ను వినోదానికి కాకుండా విద్యాభ్యాసానికి వినియోగించాలి

### విద్యార్థులకు జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి సూచనలు





కర్నూలు, సెప్టెంబర్ 18: (మహి న్యూస్) : స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని, క్రమశిక్షణతో కష్టపడి చదివితే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి విద్యార్థులకు సూచించారు. ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ తమలోని ప్రతిభను మెరుగుపరుచుకోవడంతో పాటు ఉన్నత విద్య మంచి ఉద్యోగ అవకాశాలను సాధించాలని తెలిపారు. శుక్రవారం గూడూరు మండలం పెంచికలపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. పదో తరగతి విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలో అందుతున్న విద్యాబోధన, మధ్యాహ్న భోజనం, తాగునీరు, మరుగుదొడ్లు తదితర సదుపాయాలపై వివరాలు తెలుసుకున్నారు. ప్రతిరోజూ పాఠశాలలో బోధించిన పాఠాలను అదే రోజు ఇంటి వద్ద పునశ్చరణ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. చదువులో సందేహాలు ఉంటే ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని, హోంవర్క్‌ను సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు. కష్టంగా అనిపించే సబ్జెక్టులపై ప్రత్యేక దృష్టి సారిస్తూ పదో తరగతి పరీక్షలకు ప్రణాళికాబద్ధంగా సిద్ధం కావాలని సూచించారు. చదువుతో పాటు సమయపాలన, క్రమశిక్షణను అలవర్చుకోవాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు మొబైల్ ఫోన్లను ఏ విధంగా వినియోగిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. స్మార్ట్‌ఫోన్‌ను కేవలం వినోదం కోసం కాకుండా విద్యకు ఉపయోగపడేలా వినియోగించాలని సూచించారు. ముఖ్యంగా ఇంగ్లీష్ భాషతో పాటు ఇతర విద్యా విషయాలను నేర్చుకునేందుకు అందుబాటులో ఉన్న డిజిటల్ వనరులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తు కోసం ఎంతో కష్టపడతారని, వారి సూచనలు పిల్లల మంచి కోసమే ఉంటాయని కలెక్టర్ పేర్కొన్నారు. తల్లిదండ్రుల పట్ల గౌరవం చూపడంతో పాటు ఇంటి పనుల్లో సాధ్యమైనంత వరకు వారికి సహకరించాలని సూచించారు. పేదరికం, ఇతర ఇబ్బందులు జీవితంలో ముందుకు సాగేందుకు అడ్డంకులు కాకూడదని, విద్య ద్వారా మంచి ఉద్యోగాలు, ఉన్నత అవకాశాలు సాధించి కుటుంబాల ఆర్థిక పరిస్థితిని మార్చుకోవచ్చని తెలిపారు. విద్యార్థులు తమ లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించే వరకు పట్టుదలతో కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా బాలికలు ఉన్నత విద్యను కొనసాగించి, తమ కాళ్లపై తాము నిలబడిన తర్వాతే వివాహం గురించి ఆలోచించాలని తెలిపారు. బాల్య వివాహం చేసే ప్రయత్నం జరిగినట్లయితే వెంటనే ఉపాధ్యాయులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. జీవితంలో ఎన్ని సమస్యలు ఎదురైనా ధైర్యాన్ని కోల్పోకూడదని కలెక్టర్ అన్నారు. ఆరోగ్యం, ఆర్థిక పరిస్థితులు లేదా ఇతర సమస్యలను అధిగమించే ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. ఎల్లప్పుడూ సంతోషంగా, ప్రశాంతంగా ఉండాలని, ద్వేషం, ఈర్ష్య, కక్ష వంటి భావాలకు దూరంగా ఉంటూ అవసరమైనప్పుడు ఇతరులకు సహాయం చేయాలని సూచించారు.

## మధ్యాహ్న భోజనం, మౌలిక సదుపాయాల పరిశీలన

పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతపై కలెక్టర్ నేరుగా విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అన్నం సరిగా ఉడుకుతోందా, సరిపడా భోజనం అందుతోందా, కూరలు, సాంబార్ నాణ్యత ఎలా ఉంది, భోజనంలో కూరగాయలు వినియోగిస్తున్నారా అనే అంశాలను ఆరా తీశారు. భోజనం నాణ్యంగా, తగినంతగా అందుతున్నట్లు విద్యార్థులు తెలిపారు. అనంతరం పాఠశాలలో తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు, ఫ్యాన్లు, వంటగది తదితర మౌలిక సదుపాయాలను కలెక్టర్ పరిశీలించారు. వంటగదిని పరిశీలించి విద్యార్థులకు రుచికరమైన, నాణ్యమైన భోజనం అందించాలని వంట సిబ్బందిని ఆదేశించారు.

## మొక్కల సంరక్షణపై అవగాహన

పాఠశాల పరిసరాల్లో నాటిన మొక్కలను పరిశీలించిన కలెక్టర్ గానుగ, వేప వంటి చెట్లను విరివిగా పెంచాలని సూచించారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు తమ ఇళ్లకు వెళ్లి మొక్కలు నాటడం, వాటిని సంరక్షించడం వల్ల కలిగే ప్రయోజనాలను తల్లిదండ్రులకు వివరించాలని సూచించారు. మిశ్రమ పంటల సాగుతో పాటు ఎకరాకు కనీసం ఒక చెట్టు ఉండేలా తల్లిదండ్రులను ప్రోత్సహించాలని తెలిపారు. ప్రస్తుతం పాఠశాలలో పదో తరగతి ఉత్తీర్ణత 90 శాతం ఉందని, వచ్చే ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా విద్యార్థులు కష్టపడి చదవాలని కలెక్టర్ సూచించారు. ఎఫ్ఏ-1 పరీక్షల్లో 30కిపైగా మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో డీఈవో సుధాకర్, సర్వ శిక్ష అభియాన్ పీఓ లోకేరాజ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ ప్రియంవద, గూడూరు తహసీల్దార్ వెంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# గర్భిణులు, తల్లులు, చిన్నారులకు మెరుగైన వైద్య సేవలు

### సాధారణ ప్రసవాలను పెంచాలి.. మాతా, శిశు మరణాల రేటును తగ్గించాలి

### గర్భిణులు, ప్రసవానంతర తల్లుల నమోదు 100 శాతం ఉండేలా చర్యలు

### జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి





కర్నూలు, సెప్టెంబర్ 18: (మహి న్యూస్): జిల్లాలో గర్భిణులు, ప్రసవానంతర తల్లులు, చిన్నారులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి వైద్యాధికారులను ఆదేశించారు. గర్భిణుల గర్భధారణకు ముందు వైద్య సంరక్షణ, ప్రసవానంతర వైద్య సంరక్షణకు సంబంధించిన నమోదులు 100 శాతం ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. శుక్రవారం గూడూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,



తహసీల్దార్ కార్యాలయం, బస్టాండ్‌ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ మాట్లాడుతూ గర్భిణులు, చిన్నారులకు నిర్ణీత సమయంలో టీకాలు తప్పనిసరిగా అందేలా చూడాలని సూచించారు. ఏ ఒక్క చిన్నారి కూడా టీకాలకు దూరం కాకుండా వైద్య సిబ్బంది ప్రత్యేకంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చే రోగుల బహిరంగ వైద్య విభాగం వివరాలన్నింటినీ మందుల నిర్వహణ వ్యవస్థలో తప్పనిసరిగా నమోదు చేయాలని వైద్యాధికారిని ఆదేశించారు. అందిస్తున్న వైద్య సేవలు, మందుల వినియోగం, రోగుల వివరాలు తదితరాలను ఆన్‌లైన్‌లో పరిశీలించి సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. జిల్లాలో సాధారణ ప్రసవాల సంఖ్యను పెంచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని, తల్లి, శిశు మరణాల రేటును తగ్గించే దిశగా ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించి, ప్రభుత్వ వైద్య వ్యవస్థపై ప్రజల్లో మరింత నమ్మకం పెరిగేలా పనిచేయాలని సూచించారు. ప్రయోగశాలలో నిర్వహిస్తున్న వైద్య పరీక్షలు, రోగుల నమోదుకు అనుగుణంగా అవసరమైన పరీక్షలు, మందుల నిల్వలపై వైద్యాధికారులను కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు అవసరమైన మందులు, వైద్య పరీక్షలు సకాలంలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు.

## అర్జీలను గడువులోపు పరిష్కరించాలి

గూడూరు తహసీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించిన కలెక్టర్ 22-ఏ, భూముల పునఃసర్వే, హక్కుల నమోదు, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థకు సంబంధించిన అర్జీలను నిర్ణీత గడువులోపు పరిష్కరించాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. భూ సర్వే ప్రక్రియకు సంబంధించిన పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. కార్యాలయం ద్వారానే దస్త్రాలను పంపించాలని ఆదేశించారు. గూడూరు తహసీల్దార్ కార్యాలయ భవనం పాతబడిన నేపథ్యంలో గూడూరుతో పాటు ఆలూరు, కర్నూలు నగర, కర్నూలు గ్రామీణ తహసీల్దార్ కార్యాలయాలకు కొత్త భవనాల ఏర్పాటుపై చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారిని ఫోన్ ద్వారా ఆదేశించారు.



## బస్టాండ్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

గూడూరు బస్టాండ్‌ను పరిశీలించిన కలెక్టర్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ ప్రాంతీయ మేనేజర్‌ను ఆదేశించారు. బస్టాండ్‌లోని ప్రయాణికుల వేచి ఉండే ప్రదేశాలను పరిశీలించి, ప్రయాణికులతో మాట్లాడారు. బస్టాండ్‌లో తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యాలు సక్రమంగా ఉన్నాయా లేదా అని ప్రయాణికులను అడిగి తెలుసుకున్నారు. ఆర్టీసీ సిబ్బంది ప్రయాణికులతో మర్యాదగా వ్యవహరించాలని, డ్రైవర్లు బస్సులను అతివేగంగా నడపకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. బస్టాండ్‌లోపల, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటి సంరక్షించాలని ఆదేశించారు. గూడూరు పాత బస్టాండ్‌లో సామూహిక మరుగుదొడ్డి నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి మంగళవారం నాటికి పంపాలని గూడూరు మున్సిపల్ కమిషనర్, ఆర్టీసీ ప్రాంతీయ మేనేజర్, తహసీల్దార్‌ను ఆదేశించారు.

## ఏళ్లుగా పేరుకుపోయిన చెత్తను పూర్తిగా తొలగించాలి

గూడూరు శివారులోని చెత్త నిల్వ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. అక్కడ ఏళ్లుగా పేరుకుపోయిన చెత్తను త్వరితగతిన పూర్తిగా తొలగించాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. వ్యర్థాల నిర్వహణలో భాగంగా వ్యర్థాల పునర్వినియోగ కేంద్రాలను ఏర్పాటు చేసి ప్లాస్టిక్, లోహం తదితర వ్యర్థాలను వేర్వేరుగా సేకరించి వర్గీకరించే విధానాన్ని అమలు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇందుకు సంబంధించిన వ్యర్థాల వేర్పాటు కేంద్రాల ఏర్పాటుపై చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. కామేశ్వర ప్రసాద్, ఆర్టీసీ ప్రాంతీయ మేనేజర్ శ్రీనివాసులు, గూడూరు మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు, శిక్షణలో ఉన్న ఉప కలెక్టర్ ప్రియంవద, గూడూరు తహసీల్దార్ వెంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా యువజన ఉత్సవాల్లో యువత ఉత్సాహంగా పాల్గొని ప్రతిభను చాటాలి

### జిల్లా కలెక్టర్ డా. ఎ. సిరి




కర్నూలు, సెప్టెంబర్ 18: జిల్లా స్థాయి యువజన ఉత్సవాల్లో యువత ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని జిల్లా కలెక్టర్ డా. ఎ. సిరి పిలుపునిచ్చారు. జిల్లా యువజన సంక్షేమ శాఖ--సెట్కూరు ఆధ్వర్యంలో నిర్వహించనున్న కర్నూలు జిల్లా స్థాయి యువజన ఉత్సవాల పోస్టర్‌ను శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, యువతలోని ప్రతిభ, సృజనాత్మకతను వెలికితీసేందుకు యువజన ఉత్సవాలు చక్కటి వేదికగా నిలుస్తాయని పేర్కొన్నారు. 15 నుంచి 29 సంవత్సరాల వయస్సు గల యువతీ యువకులు ఈ ఉత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాలని ఆమె కోరారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. సెట్కూరు సీఈఓ డా. కె. వేణుగోపాల్ మాట్లాడుతూ, అక్టోబర్ 1వ తేదీన అశోక మహిళా ఇంజనీరింగ్ కళాశాల, కర్నూలులో జిల్లా స్థాయి యువజన ఉత్సవాల పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మొత్తం ఐదు విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

పోటీ విభాగాలు:

1. జానపద నృత్యం (గ్రూప్)
2. జానపద గీతం (గ్రూప్)
3. నాటక్--నుక్కడ్
4. పెయింటింగ్
5. కవితా రచన

జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన విజేతలు రాష్ట్ర స్థాయి పోటీలకు, రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన వారు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికవుతారని డా. కె. వేణుగోపాల్ తెలిపారు. విజేతలకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు, అలాగే పోటీల్లో పాల్గొన్న కళాకారులకు పార్టిసిపేషన్ సర్టిఫికేట్లు అందజేయనున్నట్లు తెలిపారు.

పోటీల్లో పాల్గొనదలచిన యువతీ యువకులు లేదా బృందాలు తమ పేర్లను https://bit.ly/knldyf26 ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోలేని వారు అక్టోబర్ 1వ తేదీన ఉదయం 8.30 గంటలలోపు అశోక మహిళా ఇంజనీరింగ్ కళాశాలకు నేరుగా వచ్చి నమోదు చేసుకోవచ్చని తెలిపారు. మరిన్ని వివరాల కోసం 8328181581 మొబైల్ నంబర్‌ను సంప్రదించాలని సెట్కూరు సీఈఓ డా. కె. వేణుగోపాల్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి దీప్తి, ఇంటర్మీడియట్ బోర్డు రీజినల్ ఇన్స్పెక్షన్ ఆఫీసర్ లాలెప్ప, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతి రావు, సెట్కూరు సిబ్బంది శ్యామల, నిదీష్ కుమార్, శంకృబాయి పాల్గొన్నారు.

# బద్వేలులో ఈ నెల 22న జాబ్ మేళా

కడప జిల్లా/బద్వేలు, మహి న్యూస్, సెప్టెంబర్ 18: కడప జిల్లా ఉపాధి కార్యాలయం, ఏపీఎస్ఎస్‌డీసీ, నైపుణ్య అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 22న ఉదయం 9 గంటలకు బద్వేలు నెల్లూరు రోడ్డులోని శ్రీ రావపూడి నాగభూషణం డిగ్రీ, పీజీ కళాశాలలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి, నైపుణ్య అధికారి ఎ. సురేష్ కుమార్ తెలిపారు. జాబ్ మేళాలో 16కు పైగా ప్రముఖ ప్రైవేటు సంస్థలు పాల్గొని అర్హత కలిగిన అభ్యర్థులను ఉద్యోగాలకు ఎంపిక చేయనున్నాయి. ఎస్ఎస్‌సీ, ఐటీఐ, ఇంటర్మీడియట్, డిప్లొమా, ఏదైనా డిగ్రీ విద్యార్హతలు కలిగిన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆసక్తి ఉన్న మహిళలు, పురుష అభ్యర్థులు ముందుగా నైపుణ్యం వినియోగదారు నమోదు పోర్టల్‌లో నమోదు చేసుకోవాలి. జాబ్ మేళాకు హాజరయ్యే సమయంలో తాజా బయోడేటా, విద్యార్హత ధ్రువపత్రాల జిరాక్స్ ప్రతులు, ఆధార్ తదితర పత్రాలను వెంట తీసుకురావాలి. మరిన్ని వివరాలకు మోహన్ - 701350497, నరసింహులు - 6300125455 నంబర్లలో సంప్రదించాలని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఇటువంటి జాబ్ మేళాలను నిర్వహిస్తున్నట్లు సురేష్ కుమార్ పేర్కొన్నారు.

# ఈవీఎంల గోడౌన్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్



కడప, మహి న్యూస్ సెప్టెంబర్ 18 : శుక్రవారం స్థానిక కలెక్టరేట్ భవన సముదాయంలోని ఈవీఎం గోడౌన్లను గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా



కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పరిశీలించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా.. ఈవీఎంలను భద్రపరిచిన గోడౌన్లను తనిఖీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి జిల్లా రెవెన్యూ అధికారి మల్లికార్జునుడు, హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ ఈ. శ్రీకాంత్ రెడ్డి, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కడప జిల్లాలో పలు హోటల్లు రెస్టారెంట్లపై తనిఖీలు...

## - ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ డాక్టర్ హరిత.



కడప మహి న్యూస్ సెప్టెంబర్ 18.: కడప నగరంలో పలు హోటల్లు, మ్యానుఫ్యాక్చరింగ్, డిస్టిబూటర్లు, డైరీ యూనిట్లు, మొదలగు వాటిపై కడప జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ డాక్టర్ హరిత, అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ ఓ. వి. రాముడు నగరంలో పలు రెస్టారెంట్లు హోటల్స్ పై విస్తృత తనిఖీలు చేసి శాంపిల్స్ సేకరించి వాటిని ఆహార నాణ్యత ప్రమాణాలు తనిఖీ కొరకు ఆహార పరిశోధన ప్రయోగశాలకు పంపడం జరిగిందని డాక్టర్ హరిత నాయక్ తెలియచేశారు. ఫలితాలు వచ్చిన తర్వాత తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని డా. హరిత నాయక్, ఓవి రాముడు తెలియ జేశారు.



# హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై యువత అవగాహన పెంచుకోవాలి.

## విజయవంతంగా 5కే మారథాన్ రన్.



మదనపల్లె, మహి న్యూస్, సెప్టెంబర్ 18: హెచ్ఐవీ /ఎయిడ్స్‌పై యువత అవగాహన పెంచుకోవడంతో పాటు, వ్యాధిపై ఉన్న అపోహలు, వివక్షను తొలగించేందుకు కృషి చేయాలని జిల్లా ఎయిడ్స్ నియంత్రణ అధికారి డాక్టర్ ఎల్. రాధిక, దిశా ఉమ్మడి జిల్లాల క్లస్టర్ ప్రోగ్రామ్ మేనేజర్ వేంపల్లి భాస్కర్ అన్నారు. ఏపీ సాక్స్ ఆదేశాల మేరకు దిశా ఆధ్వర్యంలో శుక్రవారం మదనపల్లెలోని డీఎంహెచ్‌ఓ కార్యాలయం వద్ద నిర్వహించిన 5కే మారథాన్ రన్‌ను డాక్టర్ ఎల్. రాధిక జెండా ఊపి ప్రారంభించారు. "హెచ్ఐవీపై అవగాహన పెంచుదాం.. వివక్షను తరిమికొడదాం" అనే నినాదంతో యువతీ యువకులు ఉత్సాహంగా పరుగులు తీస్తూ ప్రజల్లో హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాధిక మాట్లాడుతూ.. ఎయిడ్స్ రహిత సమాజమే లక్ష్యంగా యువతలో అవగాహన కల్పించేందుకు 5కే మారథాన్ నిర్వహించినట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని ఐసీటీసీ కేంద్రాలతో పాటు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా హెచ్ఐవీ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు ఎటువంటి అపోహలకు లోనుకాకుండా అవసరమైనప్పుడు హెచ్ఐవీ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.

5కే మారథాన్‌లో విజేతలు.

పురుషుల విభాగం:

ప్రథమ బహుమతి: టి. ధన ప్రసాద్, డిగ్రీ ఫైనల్ ఇయర్ విద్యార్థి, జ్ఞానాంబిక డిగ్రీ కళాశాల, మదనపల్లె.

ద్వితీయ బహుమతి: సి. సతీష్, జ్ఞానాంబిక డిగ్రీ కళాశాల, మదనపల్లె.

మహిళల విభాగం:

ప్రథమ బహుమతి: ఏ. మహేశ్వరి, ఫైనల్ ఇయర్ విద్యార్థిని, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, మదనపల్లె.

ద్వితీయ బహుమతి: కె. పూజ, సంజయ్ గాంధీ డిగ్రీ కళాశాల, పీలేరు.

విజేతలకు ప్రథమ బహుమతిగా రూ.10,000, ద్వితీయ బహుమతిగా రూ.7,000 అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. విజేతలు ఈ నెల 29న విజయవాడలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని వెల్లడించారు. 5కే మారథాన్‌లో పాల్గొన్న విద్యార్థులకు డాక్టర్ ఎల్. రాధిక, వేంపల్లి భాస్కర్ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఆర్టీ మెడికల్ ఆఫీసర్ హుమాయూన్ భాషా, ఆర్ఆర్ఎస్ డైరెక్టర్ జయన్న, సీపీఓ ఆనంద్, ఎస్‌టీఐ కౌన్సిలర్ పుల్లయ్య నాయుడు, కోచ్ సుదర్శన్, రెడ్ రిబ్బన్ క్లబ్ అధికారులు రాజేంద్ర, విజయలక్ష్మి, రెడ్డప్పరెడ్డి, అధ్యాపకులు మోహన్‌వల్లి, ఆర్ఆర్ఎస్ పీఓ పురుషోత్తం, జనచేతన ఓబులేసు, కృషి శ్రీనివాసులు తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో నాణ్యతకు పెద్దపీట వేయాలి



తలపుల, మహి న్యూస్, సెప్టెంబర్ 18: శుక్రవారం తలపుల సచివాలయాన్ని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆకస్మికంగా సందర్శించి సచివాలయ సేవలపై సిబ్బందితో సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి అందుతున్న ఫిర్యాదులను పీజీఆర్ఎస్‌లో నాణ్యతతో సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. ఒకసారి పరిష్కరించిన ఫిర్యాదులు మళ్లీ రీ-ఓపెన్ అయ్యే పరిస్థితి రాకుండా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని సూచించారు. ప్రజల ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా నిర్ణీత సమయంలో పరిష్కరించాలని స్పష్టం చేశారు. పెన్షన్లకు సంబంధించిన ప్రొబేషనరీ వెరిఫికేషన్‌ను వేగవంతంగా, క్షుణ్ణంగా పూర్తి చేయాలని, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు అందించే ప్రతి ప్రభుత్వ సేవలో జాప్యం లేకుండా, పారదర్శకతతో పనిచేయాలని, పెండింగ్ కేసులు లేకుండా సచివాలయ స్థాయిలోనే సమస్యలను పరిష్కరించేలా అధికారులు, సిబ్బంది బాధ్యతతో పనిచేయాలని కలెక్టర్ నిశాంత్ కుమార్ సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్, సచివాలయ, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పీలేరు పీఎంసీ పాఠశాలలో అభివృద్ధి పనుల పరిశీలన చేసిన

## - జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్.



పీలేరు, మహి న్యూస్, సెప్టెంబర్ 18: ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు ప్రభుత్వ నిధులను సక్రమంగా, పారదర్శకంగా వినియోగించి అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలని జిల్లా కలెక్టర్ శ్రీ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. పీలేరు మండలంలో శుక్రవారం క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించిన కలెక్టర్ పీఎంసీ పాఠశాలను సందర్శించి అక్కడ చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్లే గ్రౌండ్లు, కిచెన్ గార్డెన్, ఫెన్సింగ్, రెయిన్‌వాటర్ హార్వెస్టింగ్ పనులను పరిశీలించి వాటి నాణ్యత, నిర్వహణపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. పీఎంసీ పాఠశాలలకు ప్రతి విద్యా సంవత్సరంలో అందుతున్న అభివృద్ధి గ్రాంట్లను ఏ విధంగా వినియోగిస్తున్నారనే విషయంపై కలెక్టర్ వివరాలు సేకరించారు. 2024--25 విద్యా సంవత్సరానికి మంజూరైన నిధులతో చేపట్టిన పనులు, వాటికి చేసిన ఖర్చు, మిగిలిన నిధుల వివరాలను పరిశీలించారు. గత ఏడాది మంజూరైన మొత్తం సుమారు రూ.7.50 లక్షల అంచనా వ్యయంతో ప్లే గ్రౌండ్లు, కిచెన్ గార్డెన్, ఫెన్సింగ్, రెయిన్‌వాటర్ హార్వెస్టింగ్ తదితర పనులు చేపట్టగా, ఇప్పటివరకు సుమారు రూ.6.30 లక్షల వ్యయం జరిగినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. పాఠశాలలోని కిచెన్ గార్డెన్‌ను మరింత అభివృద్ధి చేసి, విద్యార్థులకు ఉపయోగపడే విధంగా పోషక విలువలు కలిగిన కూరగాయలు, ఆకుకూరలు వంటి పంటలను సాగు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్లే గ్రౌండ్లను విద్యార్థులకు అనుకూలంగా నిరంతరం నిర్వహించాలని, వర్షాల కారణంగా గుంతలు ఏర్పడితే ఎప్పటికప్పుడు మట్టితో చదును చేసి ఆటస్థలాలను వినియోగానికి అనువుగా ఉంచాలని తెలిపారు. రెయిన్‌వాటర్ హార్వెస్టింగ్ వ్యవస్థను సమర్థవంతంగా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని, వర్షపు నీరు పాఠశాల భవనాల వైపు వెళ్లకుండా అవసరమైన చోట డ్రైనేజీ మార్గాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఏపీసి అనురాధ, పాఠశాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ, నాసిరకం ఆహారంపై కఠిన చర్యలు...!

## జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి డాక్టర్ హరిత కడపలో హోటళ్లు, రెస్టారెంట్లు, ఆహార తయారీ కేంద్రాలపై ముమ్మర తనిఖీలు

కడప, మహి న్యూస్ సెప్టెంబర్ 18: ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన ఆహారం అందించడమే లక్ష్యంగా జిల్లాలో ఆహార నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించినట్లు జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి డాక్టర్ హరిత తెలిపారు. శుక్రవారం కడప నగరంలోని పలు హోటళ్లు, రెస్టారెంట్లు, ఆహార తయారీ కేంద్రాలు, ఆహార పదార్థాల పంపిణీ







కేంద్రాలు, పన్నీర్, పాల ఉత్పత్తుల కేంద్రాల్లో ఫుడ్ సేఫ్టీ విభాగం ఆధ్వర్యంలో అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ ఓ. వి. రాముడు తో కలిసి.. జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి డాక్టర్ హరిత విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఆహార పదార్థాల తయారీ, నిల్వ, విక్రయ ప్రక్రియలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. ముఖ్యంగా వంటశాలల పరిశుభ్రత, ఆహారం తయారు చేసే ప్రాంతాల్లో పారిశుధ్య పరిస్థితులు, సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రత, ఆహార పదార్థాలను నిల్వ చేసే విధానం, నిల్వ ఉష్ణోగ్రతలు, గడువు తేదీలు తదితర అంశాలను తనిఖీ చేశారు. అదేవిధంగా హోటళ్లు, రెస్టారెంట్లలో వినియోగిస్తున్న వంట నూనెల నాణ్యత, కూరగాయలు, పాలు, పన్నీర్, ఇతర పాల ఉత్పత్తుల నాణ్యతను పరిశీలించారు. ఆహార పదార్థాల్లో కల్తీకి అవకాశం ఉన్న ప్రాంతాలు, నాణ్యతా ప్రమాణాలు పాటించని విధానాలపై అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించారు. నిబంధనల ప్రకారం ఆహార పదార్థాలను నిల్వ చేస్తున్నారా? పరిశుభ్రమైన వాతావరణంలో తయారు చేస్తున్నారా? అనే అంశాలను కూడా పరిశీలించారు. తనిఖీల సందర్భంగా అనుమానాస్పదంగా ఉన్న పన్నీర్, పాల ఉత్పత్తులు, ఇతర ఆహార పదార్థాల నుంచి నమూనాలను సేకరించినట్లు డాక్టర్ హరిత తెలిపారు. సేకరించిన నమూనాలను నాణ్యతా ప్రమాణాల పరిశీలన కోసం ఆహార పరిశోధన ప్రయోగశాలకు పంపినట్లు పేర్కొన్నారు. ప్రయోగశాల నుంచి వచ్చే నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు చేపడతామని తెలిపారు. ఆహార పదార్థాలు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా లేవని, లేదా నిబంధనలను ఉల్లంఘించినట్లు ప్రయోగశాల నివేదికల్లో నిర్ధారణ అయితే సంబంధిత యాజమాన్యాలపై ఆహార భద్రత, ప్రమాణాల చట్టం--2006 ప్రకారం నిబంధనల మేరకు కఠిన చర్యలు తీసుకుంటామని డాక్టర్ హరిత స్పష్టం చేశారు. ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే విధంగా కల్తీ లేదా నాసిరకం ఆహారాన్ని



విక్రయించే వారిని ఉపేక్షించబోమని తెలిపారు. ప్రజలకు సురక్షితమైన, పరిశుభ్రమైన, నాణ్యమైన ఆహారం అందించడం ఫుడ్ సేఫ్టీ విభాగం ప్రధాన బాధ్యత అని ఆమె పేర్కొన్నారు. ఆహార పదార్థాల నాణ్యతపై అనుమానాలు ఉన్నా, కల్తీ ఆహారం విక్రయిస్తున్నట్లు గుర్తించినా ప్రజలు సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ఇందుకోసం 104 / 1967 హెల్ప్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. హోటళ్లు, రెస్టారెంట్లు, ఆహార తయారీ, పంపిణీ కేంద్రాలపై తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని డాక్టర్ హరిత, ఓ.వి. రాముడు తెలిపారు. ఆహార భద్రతా నిబంధనలను ప్రతి యాజమాన్యం తప్పనిసరిగా పాటించాలని, వంటశాలలు, నిల్వ ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు నాణ్యమైన ముడి పదార్థాలను మాత్రమే వినియోగించాలని సూచించారు. ఈ తనిఖీల ఉద్దేశం కేవలం నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవడం మాత్రమే కాదని, ఆహార వ్యాపార నిర్వాహకుల్లో నాణ్యత, పరిశుభ్రత, ఆహార భద్రతపై మరింత అవగాహన పెంచి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటమే ప్రధాన లక్ష్యమని వారు తెలిపారు.

# బీసీల చైతన్యమే లక్ష్యం

## బి. సి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి సునీత 34 శాతం రిజర్వేషన్‌కు మంత్రివర్గ ఆమోదంపై హర్షం




గాలివీడు:సెప్టెంబర్18 (మహి న్యూస్ ) : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ కల్పించే ప్రతిపాదనకు కూటమి ప్రభుత్వం మంత్రివర్గ ఆమోదం తెలపడాన్ని స్వాగతిస్తూ రాయచోటి పట్టణంలో గురువారం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కృతజ్ఞతా ర్యాలీ నిర్వహించారు. బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి వై. సునీత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీసీ వర్గాల ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

### జనాభా ప్రాతిపదికన ప్రాతినిధ్యం కల్పించాలి

ఈ సందర్భంగా ప్రముఖ న్యాయవాది టి. ఈశ్వర్ మాట్లాడుతూ.. జనాభాలో 50 శాతానికి పైగా ఉన్న బీసీలకు జనాభా ప్రాతిపదికన తగిన ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. రిజర్వేషన్లు బీసీలు యాచించే అంశం కాదని, రాజ్యాంగం కల్పించిన హక్కుగా భావించాలని పేర్కొన్నారు.

### బీసీల్లో చైతన్యం పెరగాలి

బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి వై. సునీత మాట్లాడుతూ.. బీసీలు తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. బీసీల్లో హక్కులపై చైతన్యం పెంచడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. 34 శాతం రిజర్వేషన్‌కు మంత్రివర్గ ఆమోదం లభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

### హామీలను అమలు చేయాలి

ఏపీ వడ్డెర విద్యావంతుల వేదిక రాష్ట్ర కన్వీనర్ కె. జీవానందం మాట్లాడుతూ.. బీసీ రక్షణ చట్టం అమలు చేయడంతో పాటు, బీసీలకు 50 ఏళ్లకే పింఛన్ ఇస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని త్వరితగతిన అమలు చేయాలని కోరారు.

### చట్టబద్ధత కల్పించాలి

గాండ్ల కార్పొరేషన్ మాజీ రాష్ట్ర డైరెక్టర్ మల్లూరు రెడ్డివర ప్రసాద్ మాట్లాడుతూ.. తమిళనాడులో 69 శాతం రిజర్వేషన్లు అమలవుతున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లో 34 శాతం రిజర్వేషన్లకు న్యాయపరమైన ఇబ్బందులు ఎందుకు రావాలని ప్రశ్నించారు. సుప్రీం

# మైదుకూరు మున్సిపాలిటీలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి..!

## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం, మురుగు కాలువలపై ప్రత్యేక దృష్టి ప్రజలకు చేరువయ్యేలా ప్రభుత్వ కార్యక్రమాలను అమలను అమలు చేయాలి : ఎమ్మెల్యే



కడప, మహి న్యూస్ సెప్టెంబర్ 18: మైదుకూరు మున్సిపాలిటీలో చేపడుతున్న అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన మైదుకూరు మున్సిపాలిటీ అభివృద్ధి పురోగతిపై సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ తోపాటు వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు. సమావేశంలో మైదుకూరు మున్సిపాలిటీతో పాటు నియోజకవర్గంలో వివిధ శాఖల ఆధ్వర్యంలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులు ప్రజెంటేషన్ ద్వారా వివరాలను కలెక్టర్‌కు అందించారు. తాగునీటి సరఫరా, రహదారులు, డ్రైనేజీ, వీధి దీపాలు, పారిశుద్ధ్యం, పన్నుల వసూళ్లు, పట్టణ ప్రణాళిక, గృహ నిర్మాణ అనుమతులు, పట్టణ పేదల అభివృద్ధి, వివిధ అభివృద్ధి పథకాల కింద చేపడుతున్న పనుల పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. మైదుకూరు పట్టణంలో ప్రస్తుతం భూగర్భ జలాల ఆధారంగా తాగునీటి సరఫరా జరుగుతున్న నేపథ్యంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని శాశ్వత తాగునీటి వనరుల అభివృద్ధికి చేపడుతున్న చర్యలను కలెక్టర్ పరిశీలించారు. అమృత్ 2.0 పథకం కింద చేపడుతున్న తాగునీటి అభివృద్ధి పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. పైపుల ఏర్పాటు, నీటి నిల్వ ట్యాంకుల నిర్మాణం, నీటి శుద్ధి కేంద్రం తదితర పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. మున్సిపాలిటీలో రోజువారీ తాగునీటి అవసరం, ప్రస్తుతం అందుతున్న నీటి పరిమాణం, ఉన్న లోటుపై అధికారులు వివరించారు. ప్రస్తుతం బోరు బావుల ద్వారా 3.65 మిలియన్ లీటర్ల నీరు సరఫరా అవుతుండగా, అవసరానికి తగ్గ నీటి లభ్యత కోసం ప్రత్యామ్నాయ, శాశ్వత వనరులపై దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. రహదారుల అభివృద్ధి, గుంతల పూడ్చివేత, మురుగు కాలువల నిర్మాణం, వర్షాకాలంలో లోతట్టు ప్రాంతాల్లో నీటి నిల్వలు ఏర్పడకుండా కాలువల్లో పూడిక తొలగింపు పనులను నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మైదుకూరు మున్సిపాలిటీలో వివిధ నిధులతో కొనసాగుతున్న రహదారులు, డ్రైనేజీ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. పట్టణ పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ మున్సిపల్ అధికారులకు సూచించారు. ఇంటింటి నుంచి చెత్త సేకరణ, తడి పొడి చెత్త వేరు చేయడం, చెత్త తరలింపు, వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణ తదితర అంశాలపై సమీక్షించారు. వ్యర్థాల నిర్వహణ వ్యవస్థను మరింత సమర్థవంతంగా అమలు చేసి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. అన్న క్యాంటీన్ నిర్వహణ, ప్రజలకు అందుతున్న ఆహారం నాణ్యత, పరిశుభ్రత, సిబ్బంది సేవలపై ప్రజాభిప్రాయాన్ని కూడా కలెక్టర్ పరిశీలించారు. ప్రజలకు అందుతున్న సేవల్లో ఎక్కడైనా లోపాలు ఉంటే వాటిని వెంటనే గుర్తించి సరిదిద్దాలని సూచించారు. విద్య, వైద్య ఆరోగ్య శాఖల్లో సేవలను పటిష్టం చేయాలన్నారు. పట్టణ ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యుల ఖాళీలను పూరించేందుకు చర్యలు చేపట్టాలని, అందుకు సంబంధించి నివేదికలు సిద్ధం చేయాలని... సంబంధిత అధికారులను ఆదేశించారు. మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న అమృత్ 2.0, స్వచ్ఛ భారత్ మిషన్ తదితర పథకాల కింద చేపడుతున్న పనులను కూడా కలెక్టర్ సమీక్షించారు. నీటి సరఫరా మెరుగుదలతో పాటు చెత్త నిర్వహణ, వ్యర్థాల శుద్ధి, పాత చెత్త తొలగింపు, భూమి పునరుద్ధరణ వంటి పనులు ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూర్చేలా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పట్టణ అభివృద్ధికి సంబంధించిన వివిధ శాఖల మధ్య అవసరమైన అనుమతులు, భూ సంబంధిత అంశాలు, ఇతర శాఖల సమన్వయంతో పరిష్కరించాల్సిన సమస్యలను అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఆయా అంశాలపై సమన్వయంతో చర్యలు చేపట్టి అభివృద్ధి పనులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ... మైదుకూరు మున్సిపాలిటీ తోపాటు నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలకు మరింత ప్రయోజనం చేకూరేలా అమలు చేయాల్సిన అవసరం అధికారులపై ఉందన్నారు. నియోజకవర్గానికి సంబంధించిన అభివృద్ధి అంశాలపై అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగేందుకు ప్రజాప్రతినిధుల తరఫున సహకారం అందిస్తామని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన ప్రతి అంశాన్ని శాఖలవారీగా సమీక్షించి, పెండింగ్‌లో ఉన్న పనులను గుర్తించి వాటి పరిష్కారానికి స్పష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, ప్రభుత్వ సేవలు సకాలంలో అందేలా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు మున్సిపల్ కమిషనర్ రంగస్వామి, తహసీల్దార్ రాజ సింహా నరేంద్ర, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



EDITOR and PUBLISHER and OWNED BY NEELI RAMASUBBAIAH, PUBLISHED AT #1/704, PARK STREET, NEAR OLD BUSTAND, JAMMALAMADUGU-516434,YSR KADAPA DIST, A.P PRINTED ATVSAR PRINTERS, YSR KADAPA DIST, 516004. RNI NO : APTEL/25/A0108. Cell 90 59 58 58 98. Email : mahinewsindia@gmail.com, website : https//epaper.mahinewsindia.com